



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 10 ఏప్రిల్ 2025 16 పేజీలు


# చి"వరి"కి మెడ విరుపు



- మొన్న మొగిపురుగు, నిన్న అగ్గితేగులు, నేడు మెడ విరుపు
- రెండు మూడు రోజుల్లోనే తాలుగా మారుతున్న గింజలు
- మందులు పిచికారి చేసిన తగ్గని ఉధృతి
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న అన్నదాతలు

సూర్య, గంభీరావుపేట

ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతన్నకు కష్టాలు తప్పడం లేదు. ఈసారైనా కాలం కలిసి వస్తుందన్న ఆశతో యాసంగిలో వరి సాగు చేస్తే ఆదిలోనే మొగి పురుగు ఉధృతికి పైరు దెబ్బతింది. కొంతమంది రైతులు చేనును చెడగొట్టి మళ్ళీ వరి నాట్లు వేశారు. నిన్న మొన్నటి వరకు వాతావరణం చల్లబడడంతో అగ్గి తెగులు ఆశించి రైతులు లబోదిబోమన్నారు. అగ్గి తెగులను అదుపు చేయడంలో నిర్లక్ష్యం చేయడం, ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించక పోవడం పెట్టుబడులు పెరుగుతుండడంతో పట్టించుకోకపోవడం వాతావరణ పరిస్థితులు తదితర కారణాల వల్ల ప్రస్తుతం వరిని మెడ విరుపు తెగులు ఆశించి పైరును నాశనం చేస్తుంది. దాడి చేసిన రెండు మూడు రోజుల్లోనే చేను మొత్తం వ్యాప్తి చెందుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. 2లో

## సింగరేణి మట్టిపై ప్రైవేట్ కత్తి

- ప్రైవేట్‌కు 4,480 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి
- సంస్థ తీసేది 540 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ. బి
- షిఫ్ట్ సమయాల మార్పుపై దృష్టి



సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి సంస్థలో ఓపెన్ కాస్ట్‌ల నుంచి ఎంత మట్టి తీస్తే, అదే తరహాలో బొగ్గు ఉత్పత్తి అవుతుంది. రామగుండం, శ్రీరాంపూర్, కొత్తగూడెం, రీజియన్‌లలో 17 ఓపెన్ కాస్ట్‌లు ఉన్నాయి. వీటి నుంచి 2025-26 వ ఆర్థిక సంవత్సరంలో 70 మిలియన్ టన్నుల (700 లక్షల టన్నులు) బొగ్గు తీయాలని సీఅండ్ ఎండి నేనావత్ బలరాం నాయక్, (మిగతా 2లో)

## చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ బి సత్య ప్రసాద్




సూర్య జగిత్యాల ప్రతినిధి

ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో హనుమాన్ జయంతి ఉత్సవాలలో (మిగతా 2లో)

## టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సూర్య పెద్దపల్లి ప్రతినిధి 2లో



# ఛి "వరి"కి మెడ విరుపు

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు నర్మాల కోళ్ల మది కొత్తపల్లి దేశాయిపేటతో పాటు పలు గ్రామాల్లో మెడ విరుపు తెగుళ్లతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. దాదాపు మండలంలో 18వేల ఎకరాల వరకు యాసంగి వరి సాగు చేశారు. లక్షలు పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి శ్రమించి ఛి"వరికి " పంట చేతికొచ్చే సమయంలో తెగుళ్లతో పంట పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

### ఎన్ని మందులు కొట్టిన తగ్గడం లేదు..



నర్మాల గ్రామానికి చెందిన నేను నాలుగు ఎకరాల్లో వరి సాగుచేసిన. నాటు వేసిన నుండి మొదలు మూడుసార్లు పిచికారి చేసిన తెగుళ్ల ఉధృతి తగ్గడం లేదు. పెట్టిన పెట్టుబడి కూడా రావడం కష్టంగా మారింది. వారం రోజుల్లోనే గింజ మొత్తం తెల్లబడి కంకి విరిగిపోతుంది. పంటను కాపాడుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలించడం లేదు.

**- గొనె నర్సయ్య, రైతు, నర్మాల**

### వరి రైతును ప్రభుత్వం ఆదుకోవాలి.



నర్మాల గ్రామానికి చెందిన నేను నాలుగు ఎకరాలు భూమిని కౌలుకు తీసుకొని యాసంగి వరి సాగు చేసిన.చీడ పీడలతో పంట పూర్తిగా దెబ్బతింది. ఎన్నడూ పెట్టని పెట్టుబడి ఈ సారి తెగుళ్లకు పెట్టిన. పెట్టిన పెట్టుబడి మీద పడేటట్టు ఉంది.ప్రస్తుత యాసంగి సీజన్లో వరి పండించిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**- దాసరి చెంద్రం, రైతు నర్మాల..**

### గింజ దశను బట్టి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి.



ప్రస్తుతం మండలంలో వరి గింజలు గట్టిపడే దశలో ఉంది. ఈ దశలో మందులు వినియోగం చడం అవసరం లేదు. పెట్టుబడులు పెరగడం తప్ప ఫలితం ఉండకపోవచ్చు. గింజలు పాలు పోసుకుంటున్న ప్రాంతాల్లో మందులు స్ప్రే చేయాల్సి ఉంటుంది. గింజ దశను బట్టి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి. పూత దశ నుంచి గింజ పాలు పోసుకునే దశలో లక్షణాలు కనిపిస్తే ఎకరాకు ట్రైసైక్లోజోల్, పీకాక్సి స్ట్రోబిన్, ఇస్ప్రొతునోలే మందులు పిచికారి చేయాలి.

**- సలావుద్దీన్ వ్యవసాయధికారి, గంభీరావుపేట**

# సింగరేణి మట్టిపై ప్రైవేట్ కత్తి

*(మొదటి పేజి తరువాయి)*

డైరెక్టర్ లు ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు (పీపీ, పా), డి.సత్యనారాయణ రావు (ఈఅండ్ఎం) లు నిర్ణేశించారు. ఈ క్రమంలో ఈ 17 ఓపెన్ కాస్ట్ ల నుంచి ప్రైవేట్ కాంట్రాక్టర్ లు 4,480 లక్షల క్యూబిక్ మీటర్లు, సింగరేణి యంత్రాల ద్వారా 540 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి తీయాలని నిర్ణయించారు. కొత్తగూడెం ఏరియా వి.కె ఓసీపీలో 125 లక్షల క్యూబిక్ మీటర్లు , జె.వి. ఆర్ ఓసిపి లో 570 లక్షల క్యూబిక్ మీటర్లు (3 ప్రైవేటు రంగంలో కాంట్రాక్టర్), కిష్టారం ఓసీపీ లో 174 లక్షల క్యూబిక్ మీటర్లు, ఇల్లందు ఏరియా లో కొయగూడెం ఓసిపి-2 లో 120 లక్షల క్యూబిక్ మీటర్లు, జె. కె ఓసిపి లో 120 లక్షల క్యూబిక్ మీటర్లు, మణుగూరు ఓసిపి-2 లో 236 లక్షల క్యూబిక్ మీటర్లు, మణుగూరు ఓసీపీ-2 లో విస్తరణ ప్రాజెక్ట్ లో 352 లు (2 కాంట్రాక్ట్ లు), మణుగూరు ఓసిపి లో 124 లు, అర్జీ-1 డివిజన్ జీ.డి.కె ఓసీపీ-5 లో 300 లక్షల క్యూబిక్ మీటర్లు, అర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 లో 180 లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-3 ఫేజ్-2 లో 180 లక్షల క్యూబిక్ మీటర్లు, ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 లో 210 లక్షల క్యూబిక్ మీటర్లు , ఓసిపి-2 లో 230 లక్షల క్యూబిక్ మీటర్లు ఓ.బి తీయావల్సి ఉంటుంది. భూపాలపల్లి ఏరియా కె.టి.కె ఓసీపీ-2 లో 160 లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-3 లో 300 లక్షల క్యూబిక్ మీటర్లు ( రెండు కాంట్రాక్టర్ లు), బెల్లంపల్లి ఖైరీగూడ ఓసీపీ లో 353 లక్షల క్యూబిక్ మీటర్లు, మందమర్రి కేకే ఓసీపీ లో 200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి, శ్రీరాంపూర్ ఓసీపీ-2 లో 320 లక్షల క్యూబిక్ మీటర్లు (రెండు కాంట్రాక్టర్ లు), ఐ.కె ఓసీపీ లో 220 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి (ఓ.బి) ని ప్రైవేట్ చేతుల్లో పెట్టారు.

**- 4 ఓపెన్ కాస్ట్ లలో సింగరేణి యంత్రాల ద్వారా 540 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టి తీయాలి:-**

సింగరేణి యంత్రాల ద్వారా 4 ఓపెన్ కాస్ట్ ల లో మాత్రమే ఓ. బి (మట్టి) తీయాలి. సింగరేణి మణుగూరు ఓసీపీ-2లో 170 లక్షల క్యూబిక్ మీటర్లు, ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 లో 230 లక్షల క్యూబిక్ మీటర్లు, ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 లో 60 లక్షల క్యూబిక్ మీటర్లు, ఓసీపీ-2 లో లక్షల క్యూబిక్ మీటర్లు మాత్రమే ఓబీ తీయాలి.

**షిఫ్ట్ టైమింగ్ లు మార్పు పై దృష్టి:-**

ప్రైవేట్ కాంట్రాక్టర్ లు షిఫ్ట్ టైమింగ్ తమకు అనుకూలంగా మార్చుకుని పని చేయించ ుతున్నారు. తెల్లవారి 3.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 12.00 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు, రాత్రి 8.00 గంటల నుంచి తెల్ల వారి 3.00 గంటల వరకు షిఫ్ట్ నిర్వహించడంతో లాభాలలో ప్రయాణిస్తున్నాయి. కాగా సింగరేణి లో భారీ యంత్రాలు 14 గంటల 32 నిమిషాలు మాత్రమే పనిచేస్తు న్నారు. కాగా కోల్ ఇండియా లో 18-20 గంటలు మాత్రమే భారీ యంత్రాలు పనిచేస్తు న్నాయి. దీనితో పాటు కోల్ ఇండియాలో టైమింగ్ లు మార్పుదం జరిగింది. ఇదే తరహాలో సింగరేణి లో కూడా షిఫ్ట్ టైమింగ్ మార్చే యోచనలో యాజమాన్యం ఉంది. సింగరేణి లో ఉదయం 05.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంట వరకు మొదటి షిఫ్ట్, మధ్యాహ్నం 01.00 గంట నుంచి రాత్రి 09.00 గంటల వరకు సెకండ్ షిఫ్ట్ ను, రాత్రి 09.00 గంటల నుంచి ఉదయం 05.00 గంటల వరకు మూడవ షిఫ్ట్ ను మార్చే యోచనలో యాజమాన్యం ఉంది.

**ప్రతిపాదనలు తయారు చేసాం:-**

**- డైరెక్టర్(పా) కొప్పుల వెంకటేశ్వర్లు**

కొన్ని ఓపెన్ కాస్ట్ లలో షిఫ్ట్ టైమింగ్ లు మార్చడానికి ప్రతిపాదనలు తయారు చేసాం. ఉత్పత్తి పెరగాలంటే యంత్రాల వినియోగం పెరగాలి. దీనికోసం గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘాల ముందు ప్రతిపాదనలు ఉంచుతాం. సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో ఉన్నతాధికారుల సహకారంతో, కార్మిక నేతల స్ఫూర్తితో సింగరేణి బొగ్గు ఉత్పత్తి పెరిగేలా ప్రయత్నాలు సాధిద్దాం.

## చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

*(మొదటి పేజి తరువాయి)*

భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ,జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత తో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుండి జయంతి కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో 10వ తేదీలోగా ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 3 రోజుల పాటు లైటింగ్, హొర్డింగ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 11 వ తేదీ రాత్రి నుండి 13 వ తేదీ ఉదయం వరకు సుమారు రెండు లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని, సుమారు 45 వేల మంది మాల విరమణ చేస్తారని తెలిపారు. ఈ 3 రోజుల పాటు 14 కౌంటర్లను ఏర్పాటు చేసి సుమారు 5 లక్షల ప్రసాదలను అందుబాటులో ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో 64 సి. సి. కెమెరాలు ఉండగా అదనంగా 50 సి. సి. కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, 6 మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే 3 రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. ఇందుకోసం ఒక వేదికను ఏర్పాటు చేసి 100 మంది కూర్చునే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు కొండపైకి వెళ్లేందుకు ఆర్. టి. సి. బస్సులను పెంచాలని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు.పబ్లిక్ టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జయంతి ఉత్సవాలు విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, డిఎస్పీ రఘు చందర్, కొండగట్టు ఆలయ ఈఓ. శ్రీనివాస రావ్ , జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్ , కలెక్టరేట్ ఏఓ హకీం, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్ స్పందన , ఎంపీడీఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో తగ్గని కేటీఆర్ 'సెల్ఫీ'ల క్రేజ్...

### - హీరోను మించిన ఫాలోయింగ్..

**సూర్య గంభీరావు**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దమ్మ ఆలయానికి కేటీఆర్ రావడంతో ముదిరాజ్ కులస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే కేటీఆర్ తో సెల్ఫీలు దిగేందుకు చిన్నారులు యువతీ యువకులు మహిళలు వృద్ధులు సెల్ఫీల కోసం పోటీపడ్డారు. సినిమా హీరో వస్తే ఎలాంటి వాతావరణం ఉంటుందో అచ్చం అలాంటి వాతావరణమే కేటీఆర్ వచ్చినప్పుడు ఆలయం దగ్గర సందడి వాతావరణం నెలకొంది. రీల్ హీరో ఎక్కడుంటాడో గానీ మీరే రియల్ హీరో రామన్న అంటూ సెల్ఫీలు దిగిన పలువురు చెప్పుకొచ్చారు.



# టీబీ రహిత గ్రామాలను తయారు చేయాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని అన్ని గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం స్థానిక సంస్థల పాలన పై పంచాయతీ శాఖ సిబ్బంది, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్రాగు నీటి సరఫరా, సమ్మర్ క్యాంప్ నిర్వహణ, ఉపాధి హామీ పనులు, గ్రామాలలో, పట్టణాలలో పారిశుధ్యం, టీబీ నివారణ చర్యలు, నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల,వంటి వివిధ అంశాలపై కలెక్టర్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 11న జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని ప్రతి వార్డులో 0 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఎదుగుదల మానిటరింగ్ చేయాలని, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు పిల్లల వివరాలను గుర్తించి ప్రతి శుక్రవారం అందరూ అంగన్వాడీ కేంద్రం వచ్చేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి పిల్లవాడు ఎదుగుదల వివరాలను పక్కగా నమోదు చేయాలని అన్నారు. ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం ప్లస్, ఇతర పోషక ఆహారం అందించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఉన్న వెయింగ్ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచిం చారు.రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు ఆన్ లైన్ లేదా ఆఫ్ లైన్ లో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులను కూడా ఫిజికల్ దరఖాస్తులు సమర్పించాలని, దీని పై గ్రామాలలో టాం టాం ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 30 లోపు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్క్రూటిని పూర్తి చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. యువత ఏర్పాటు చేసే వ్యాపార యూనిట్ల ఆమోదయోగ్యంగా ఉండాలని, అందరు ఒకే రకమైన యూనిట్లు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పిల్లలతో ప్రతి రోజు ఎంగేజ్ చేసేందుకు ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు వాలంటీర్లు గా పని చేసేందుకు ఆసక్తిగా ఉంటే సదరు వివరాలు ఏప్రిల్ 20 వరకు వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.పైలెట్ గ్రామాలలో మంజూరు చేసిన 1940 ఇందిరమ్మ ఇండ్ల త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. బేస్మెంట్ వరకు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేస్తే మొదటి విడత లక్ష రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీలు సంఖ్య , సరాసరి కూలీ పెరిగేలా పంచా యతీ కార్యదర్శుల చూడాలని అన్నారు. 32 వేల నూతన రేషన్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం 340 పైగా లాగిన్ ఇచ్చామని, ఏప్రిల్ 20 లోపు పంచాయతీ కార్యదర్శుల, మున్సిపల్ అధికారులు వీటి స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు. సమ్మర్ సీజన్ లో త్రాగు నీరు సరఫరా ఈ సంవత్సరం ఎటువంటి ఇబ్బందులు జరగకుండా ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఉన్న సెమీ ఆర్ఫన్, అనాథ పిల్లల జాబితా మే 10 లోపు అందిస్తే వారిని గురుకుల పాఠశాలలో జాయిన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.గ్రామాలలో టీబీ నివారణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీబీ నిక్షయ యాత్ర ద్వారా గ్రామాలలో టీబీ లక్షణాలు గల వ్యక్తులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మన గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ పెద్దపీట...

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - వరి ధాన్యం కేద్రం ప్రారంభించిన విప్

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణ పరిధిలో బాల నగర్,రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారంలో బీబీ, బీబీ, జీవి ఫ్యాక్స్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవంలో అదనపు కలెక్టరు కిమ్య నాయక్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, జిల్లా పౌరసరాల శాఖ అధికారులు వసంత లక్ష్మీ మార్కెట్, డీఎమ్ రజిత, డిసివో రామకృష్ణులు పాల్గొన్నారు.

**- ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది మాట్లాడుతూ..**

రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను మహిళకు కేటించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు పెద్ద పీట వేస్తున్నారన్నారు.రైతులకు నాణ్యమైన విద్యుత్,



ఏరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందించడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు.సన్నం వడ్లకు 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని, పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. గత ప్రభుత్వం హయంలో రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాసే వారబి, ప్రజా ప్రభుత్వంలో రైతులకు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యులు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.రైతులకు ఇబ్బంది లేకుండా అదనపు సెంటర్లు ఏర్పాటు చేస్తామని, గతంలో వడ గల్ల వర్షం వలన నష్టపోతే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు 10,000 పరిహారం చెల్లించడం జరిగిందని, జిల్లాలో 248 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో ఇప్పటి వరకు 35 సెంటర్లు ప్రారంభం చేశామన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని స్పష్టం చేశారు.

# దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

## - ఎమ్మెల్యే. డా.కవ్వంపెల్లి సత్యనారాయణ

**సూర్య,ఇల్లంతకుంట**

చలివేంద్రాలు బాటసారిల దాహార్తిని తీరుస్తా యని, వాటిని ఏర్పాటు చేయడం అభినందనీయ మని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం రోజున మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ విగ్రహం, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వద్ద కవ్వంపల్లి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేం ద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అని భావించి కేవీస్పీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు.



రోజురోజుకు ముదురుపోతున్న ఎండల నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల వారిని ఎమ్మెల్యే అభినందించారు. బస్టాండ్ సమీపంలో ఉన్న చలివేంద్రం వల్ల ప్రయాణికులు, బాటసారుల దాహార్తిని మండు వేసవిలో తీర్చడమనే సేవా కార్యక్రమం చేపట్టడం మహొన్నతమైన విషయమని కొనియాడారు. చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని అన్నారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అయిలయ్య యాదవ్, నాయకులు మామిడి రాజు, చిట్టి ప్రదీప్, కూనబోయిన బాలరాజు, గొడుగు నరసయ్య, ఒగ్గు రమేష్, పొడాల నర్సయ్య ,రేగుల కార్తీక్, మామిడి రాజేల్లం, జక్కుల రాజు,ఒగ్గు మధు, శివరం, నిఖిల్, అనిల్,రవి పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

## - సిరిసిల్ల నియోజకవర్గ కన్వీనర్ మల్లారెడ్డి

**సూర్య చందుర్తి**

బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ సిరిసిల్ల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కే. మల్లారెడ్డి అన్నారు. చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ సిరిసిల్ల నియోజకవర్గం కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత, పార్టీ కార్యకర్తలు 45 సంవత్సరాల కాలంలో ఎదురుకున్న ఒడిదుడుకులు, పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన విధానం, పార్టీ నిర్మాణం, నరేంద్ర మోడీ నాయకత్వం లో జరిగిన అభివృద్ధి, చారిత్రాత్మక విజయాలు



లాంటి పలు విషయాలను రెండు సీట్లు ఉన్న పార్టీ ఇప్పుడు 300 సీట్లు పైచిలుకు రావడం దేశ వ్యాప్తంగా అత్యంత ఎక్కువ గల కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీగా భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఉండడం ఒక బీజేపీతోనే సాధ్యం అని కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెరుక గంగరాజు వేములవాడ అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పొంచెట్టి రాకేష్, ఓబీసీమోర్చాజిల్లా ఉపఅధ్యక్షులు చిలుముల హనుమయ్య చారి, నాయకులు పత్తిపాక శ్రీనివాస్, ఎల్లాల తిరుపతిరెడ్డి, మట్కా మల్లేశం, గోస్కుల కమలాకర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతకుంట సాగర్, యువ మోర్చా అధ్యక్షుడు మోత్కుపల్లి రాజశేఖర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పాటి సుధాకర్, చిర్రం తిరుపతి, గడిగొప్పుల జీవన్, అయోధ్య పరశురాములు, బూరుగాయ తిరుపతి, కూతురు మహేందర్, పెరుక రంజిత్, బద్దం తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజలకు ఎలాంటి భారం వెయ్యమని మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ సిరిసిల్ల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందని అన్నారు. ప్రజలపై ఎలాంటి భారం వేయమని ఎన్నికల ముందు చెప్పి గెలిచిన 15 నెలలలోనే గ్యాస్ ధరలు సిలిండర్ పై 50 రూపాయలు పెంచిందని అన్నారు. పేదల రక్తాన్ని, వనరులను కొల్లగొట్టి ఆదాని అంబానికి కట్టబెట్టే చర్యలు చేస్తుందన్నారు.ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలే తప్ప,పెంచిన గ్యాస్ ధరల్ని తగ్గించాలని లేకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

## - ఏఎంసి చైర్మన్ కోమిరిశెట్టి విజయ

**సూర్య గంభీరావుపేట**



రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండలంలోని సముద్ర లింగాపూర్ గజ సింగవరం గోరంటాల ముస్తఫా నగర్ ముచ్చర్ల గంభీరావుపేట గ్రామాలలో ఐకేపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, ఏపీఎం సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసి డైరెక్టర్ భూక్యా విటల్, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజవీర్, ఆయా గ్రామాల రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నాయకులు

**సూర్య వీర్నపల్లి**




వీర్నపల్లి మండలం అడవిపదిర గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పని పని నర్షింగం, ఏఎంసీ చైర్మన్ లాకావత్ రాములు, మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పని శివరామకృష్ణ, కలిసి బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళారులను నమ్మి మోసపోవద్దు ప్రతి గింజ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బొంగు తిరుపతి, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, మాజీ సర్పంచ్ ఎడ్ల లక్ష్మీరాజ్యం, లక్కం బాబు, సీనియర్ నాయ కులు రాజిరెడ్డి, తనుగుల ముత్యం, బైరి సాయి, భూమారాజ్యం,మహిళా సంఘం అధ్యక్షులు నిర్వాహకులు, ఏపీ నరసయ్య పాల్గొన్నారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

## - జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత

**సూర్య రాజన్న సిరిసిల్ల**



కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళలను ఆదుకునెందుకు 500 రూపాయలకే సిలిండర్ అందజేస్తుండగా, కేంద్ర ప్రభుత్వం మాత్రం సిలిండర్పై 50 రూపాయలు పెంచడం శోచనీయమన్నారు. మహిళలపై కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడూ చిన్న చూపే నన్న ఆమె, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 10 ఏప్రిల్ 2025




## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కక్ష సాధింపు రాజకీయాలు

**- దొంగరాత్రి పోయి కండువా కప్పుకున్నది వాస్తవం కాదా**

**- దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా.. ప్రజా క్షేత్రంలో తేల్చుకుందాం**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి సవాల్**



**సూర్య జగిత్యాల**

జగిత్యాల లో కక్ష సాధింపు రాజకీయాలు పాల్పడిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తనను గెలిపించిన నాయకులు జైలులో ఉన్న వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి పోయి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకునీ నీతులు మాట్లాడడం హాస్యాస్పదమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను తీవ్రంగా విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి టీడీపీ నుంచి మంత్రి పదవికి ఎమ్మెల్యే పదవికి, పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారనీ, తాను చైర్మన్ పదవికి, అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరానన్నారు. 2018లో లక్ష ఓట్లు వచ్చాయి అని గర్వంగా చెప్పుకునా, 2023 లో 40వేల ఓట్లకు ఎందుకు తగ్గాయని, కోట్లు ఖర్చు పెడితే 8% ఓట్ల తేడాతో గెలవడం, అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గిందని ప్రశ్నించారు. నడమంత్రపు సిరి వస్తే ఎగిరి పడుతారంటారని, నువ్వు అనుభవిస్తున్న రాజకీయ జీవితం పదవి ప్రజల బిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం అని తీవ్రంగా విమర్శించారు. నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టి సొంత అభివృద్ధి, కాంట్రాక్టుల సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధి కోసం అంటూ ప్రజలను వంచిస్తున్నారని ఆమె ఘాటుగా విమర్శించారు. సంజయ్ కుమార్ ది తెరిచినా పుస్తకం కాదు రాక్షస పాలన అని, జగిత్యాలలో కక్ష సాధింపు రాజకీయాలు చేయడం ఆయన తోనే సాధ్యం అయిందన్నారు. 2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఎందుకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పూర్తికాలేదు దానికి మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు అని ప్రశ్నించారు. 4 వేల నుండి 43 వేల ఓట్లు మా కార్యకర్తల కష్టం, పార్టీ సపోర్ట్ ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అని పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్మల్ని 108వ స్థానంలో ఉంచారనీ అది గుర్తుపెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. దమ్ముంటే మీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, బిఆర్ఎస్ లేదా కాంగ్రెస్ నుండి ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో తెచ్చుకో నేను బిజెపి తరపున నిలుచుంటా పోటీ చేస్తా ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా అంటూ శ్రావణి సవాల్ విసిరారు. జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, మహిళ మోర్చా ప్రదాన కార్యదర్శి సాంబరి కళావతి, మహిళ మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, పట్టణ ఉపాధ్యక్షులు పవన్ సింగ్, సింగం పద్మ, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, ఇట్యాల రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముర్రుపాలు పసిపిల్లల రోగనిరోధక శక్తిని పెంచుతాయి

**- అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తల్లులు ప్రసవించిన వెంటనే తప్పనిసరిగా పసిపాపలకు మొదటి ముర్రుపాలు పటించాలని ముర్రుపాలు అప్పుడే పుట్టిన పసి పిల్లల రోగనిరోధక శక్తిని పెంచుతాయని అంగన్వాడీ సూపర్వైజర్ జుంబర్తి లావణ్య అన్నారు. పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని ఆమె తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం జగిత్యాల ప్రాజెక్ట్ తాటిపల్లి సెక్టార్ వంజరిపల్లి గ్రామంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్ సిడిపిఓ మమత ఆదేశానుసారం షెడ్యూల్ ని అనుసరించి మొదటి 1000 రోజుల్లో పోషకాహారము ప్రాముఖ్యత వివరించడంలో భాగంగా అంగన్వాడీ సూపర్వైజర్ జంబర్తి లావణ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్వైజర్ లావణ్య మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు మొదటి 1000 రోజులలో కాలమంతా గర్భిణీ సమయంలో తీసుకున్న పౌష్టికాహారము మానసిక సమతౌల్యత పైనే బిడ్డ మెదడు ఎదుగుదల శారీరక పెరుగుదల ఆధారపడి ఉంటుందని అన్నారు.



ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ పౌష్టికాహార పద్ధతులు తెలుసుకొని ఆ విధంగానే బిడ్డకి అనుబంధ ఆహారాన్ని తినిపించాలని, బిడ్డ పుట్టినప్పటినుంచి తన రెండు సంవత్సరాల కాలంలో ఇప్పించాల్సిన వ్యాధి నిరోధక టీకాల వివరాలు తెలుసుకొని తప్పనిసరిగా ప్రతి బిడ్డకు వేయించాలని, అనుబంధ పోషకాహారంతో పాటు తల్లిపాలు కూడా ప్రతి బిడ్డకు రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలని చెప్పారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతము, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమము నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వంజరపల్లి గ్రామ సెక్రెటరీ శ్వేత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు లత, అంగన్వాడీ టీచర్ చిట్ల శోభారాణి, గర్భిణీలు, బాలింతలు, రెండు సంవత్సరాలలోపు పిల్లల తల్లులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## రేచపల్లిలో పోషణ పక్వాడా కార్యక్రమం

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో బుధవారం పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్వైజర్ లత తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందులో భాగంగా 1000 రోజుల ప్రాముఖ్యతను గురించి వివరించారు. గర్భిణీల పౌష్టికాహారము, ప్రసవానంతరము తల్లిపాలు వీలైనంత త్వరగా పట్టించడం పట్ల అవగాహన కల్పించారు. ఆరు నెలల పిల్లల వరకు కేవలం తల్లిపాలు 6 నిండిన పిల్లలకు అనుబంధ ఆహారం ఇవ్వడం పట్ల అవగాహన కల్పించారు. అదేవిధంగా పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మలత, ఆశా వర్కర్లు, తల్లులు, పిల్లలు, అంగన్వాడీ టీచర్స్ నూతల జమున, డిజిపాల, మోత్కూరు స్వప్న, దీటి సుమలత, ఎడమల జమున స్వరూప, వినీల, జల ఆయాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**- సీఎం కృషితో సన్న బియ్యం పంపిణీ - జువ్వాడి**

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తెల్ల రేషన్ దారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ంలో భాగంగా కోరుట్ల మండలంలోని సర్వరాజ్ పూర్ గ్రామంలో రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా జువారి నర్సింగ్ రావు, మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చి ప్రజల పక్షాన నిలిచారని, కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రేపు కలెక్టరేట్‌లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు ఈ నెల 11 శుక్రవారం జగిత్యాల కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లా ప్రజా ప్రతినిధులు, బిసి ఎస్సి ఎస్టీ కుల సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొనాలని కోరారు.

## ఆయిల్ ఫామ్ సాగు మెలకువలపై అవగాహన

**సూర్య ఎండపల్లి**

మండల కేంద్రంతో పాటు గోడిశేలపేట గ్రామాల్లో ఆయిల్ పామ్ సాగు మెలకువలు, దాని వలన రైతులకి కలిగే లాభలు మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేష్ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకి వివరించి, క్షేత్ర సందర్శనలు చేసి రైతులకి ఆయిల్ పామ్ సాగు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కమల్ల మహేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, మౌనిక, లావణ్యలు, హెచ్ ఈ ఓ యోహాన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల స్పాట్ బకాయిలు చెల్లించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిది**



గత సంవత్సరం జగిత్యాల జిల్లాలో ఎస్సెస్సి జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన కేజీబీవీ ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే చెల్లించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాముకు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్ నాథ్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. బుధవారం డిఈవో రామును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ క్యాంప్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలున్నారు.

## రవీంద్ర ప్లే స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని రవీంద్ర ప్లే స్కూల్లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యూకేజీ పూర్తిచేసుకుని ఫస్ట్ క్లాస్ లోకి అడుగుడుతున్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ భీమయ్య మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే అన్నది డిగ్రీ పూర్తి అయిన వారికి మాత్రమే జరిగేది కానీ ప్రీ ప్రైమరీ లెవెల్‌లో జరుపుకోవడం చాలా ఆనందదాయకమని మా పిల్లల కోసం గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా అమెరికా లో ప్రోగ్రాంలో పాల్గొన్నాను అని వారి స్వీయ అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ ఇంత చక్కగా చిన్న పిల్లలకు గ్రాడ్యుయేషన్ చేయడం మర్చిపోలేని అనుభవమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులందరికీ పట్టాలని ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు పాఠశాల డైరెక్టర్ బి శ్రీధర్ రావు, పాఠశాల డైరెక్టర్స్ కే సుమన్ రావు, బి హరిచరణ్ రావు, కే కిషన్, జె రాజు, జె మౌనికలతోపాటు అధిక సంఖ్యలో పోషకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**సూర్య కోరుట్ల టౌన్**



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మెట్ పల్లి సమగ్ర శిశు సంక్షేమశాఖ అధికారిని మణెమ్మ అన్నారు. బుధవారం రోజున పోషణ మాసోత్సవాల్లో భాగంగా కోరుట్ల పట్టణాల్లోని భీమునిదుబ్బ-1 అంగన్వాడి కేంద్రాల్లో పోశన్ పక్వాడ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలామృతం, కిచెన్ గార్డెన్, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్న పిల్లల పెరుగుదల, వెయ్యి రోజుల ప్రాముఖ్యత తదితర అంశాలపై గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భిణులకు మొదటి వంద రోజుల సంరక్షణ తల్లి బిడ్డలకు జీవిత కాలపు రక్షణ అన్నారు. గర్భిణీ స్త్రీలు ఐరన్ మాత్రలు వాడాలని అదేవిధంగా అదనపు పోషణ రోజుకు 8 నుండి 10 గంటల విశ్రాంతి అవసరమని తెలిపారు. శిశువు జన్మించిన వెంటనే తల్లిపాలను పట్టించాలని ఈ ముర్రె పాల వల్ల బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని అన్నారు. దీని ద్వారా శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి, అంగన్వాడి టీచర్ హిమగిరి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుండి D-83, D-86 కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు విడుదల

**- వృదా చేయకుండా అవసరం మేరకు సాగునీరు వాడుకోవాలి**
**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు, పెద్దపల్లి నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా D-83, D-86 ప్రధాన కాల్వల ద్వారా గురువారం నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన మేరకు సాగునీటి సరఫరా గడువు ముగిసినా అక్కడక్కడా వరి, మొక్కజొన్న పంటలకు కొంతమేర సాగు నీరు అవసరమని గుర్తించి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంను చివరితడి నీటి సరఫరాకు



ఒప్పిం చామని తెలిపారు. నాలుగు రోజుల పాటు రెండూ ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేస్తామని, రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు అడుగంటిన దృష్ట్యా కేవలం తాగునీటి అవసరాలకే నీటిని వినియోగిస్తారని అన్నారు. అయినా మంత్రుల సహకారంతో రైతులకోసం ఆఖరు తడి కోసం నీటి విడుదల చేయడానికి సీఎంను ఒప్పించినట్లు తెలిపారు. నీటి సరఫరాకు అంగీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి "కూలీల" సంఖ్యను పెంచే ఆలోచనలో అధికారులు

**సూర్య పాలకుర్తి**

గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో వ్యవసాయ పనులు చివరి దశకు చేరుకోవడం దానికి తోడు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి కూలీని పెంచడంతో అధికారులు కూలీల సంఖ్య ను పెంచి వారికి ఉపాధి కల్పించే ఆలోచనలకు పదును పదుతున్నారు. జిల్లా డిఆర్డిఓ అధికారి కాలిందిని గత రెండు రోజుల క్రితం మండలాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ కూలీల సంఖ్యను పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగింది. ప్రస్తుతం పాలకుర్తి మండ లంలో తొమ్మిది వేల 200 మంది జాబ్ కార్డు హోల్డర్స్ అధికారి కంగా నమోద య్యారు. సంఖ్యను మరింతగా పెంచేం దుకు స్థానిక అధికా రులు కూడా తమ వంతు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. మండ



లంలో గ్రామాల వారీగా చూసినట్లయితే పాల కుర్తిలో 883, బసంత్‌నగర్‌లో 995, ఎలుకల పెల్లిలో 365, జీడినగర్‌లో 206, గుంటూరు పల్లిలో 2004, ఈసాల తక్కల పెళ్ళిలో 847, జయ్యారంలో 450, కన్నాలలో 868, కొత్తపల్లిలో 382, కుక్కల గూడూరులో 776, బామ్లా నాయక్ తండాలో 318, పుట్నూరులో 465, రామారావు పల్లెలో 401, రానాపూర్‌లో 442, ఎలుకలపల్లి గేటులో 74, వేమునూరులో 261, ముంజంపల్లిలో 461, మారేడువల్లిలో 410, ఉండేదలో 202 జాబ్ కార్డు చలామణిలో ఉన్నాయి. సంఖ్యను రెట్టింపు చేసేందుకు అధి కారులు గ్రామాల వారీగా త్వరలో సమావేశాలను నిర్వహించనున్నారు. ఇప్పటికే పంచాయతీ కార్య దర్శులకు ఆదేశాలు ఇవ్వటం కూడా జరిగింది. ఆసక్తి ఉన్న వారంతా పంచాయతీ కార్యాల యంలో దరఖాస్తు చేసుకున్నట్లయితే జాబ్ కార్డు ఇవ్వడం జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల క్షేత్ర పర్యటన

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యువ టూరి జం క్లబ్‌లో భాగంగా కళాశాల సమీపంలోని పెద్దకల్వల గ్రామంలో వెలసిన మహమ్మాయి అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవంలో పాల్గొని అమ్మవారి దర్శనాన్ని పొందారు. గుడి ఆవరణలో ఉన్న హుస్సేన్ మియా వాగులోని నీటి శాంపిల్‌లను తమ ప్రయోగ నిమిత్తం, సైన్స్ విద్యార్థులు సేకరించా రు. అలాగే మార్గ మధ్యంలో ఉన్న తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ గిడ్డంగిని సందర్శించి అక్కడి అధికారుల నుండి విత్తన నిల్వ, పంపిణీకి



సంబంధించిన పలు విషయాలను వాణిజ్య శాస్త్ర విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్షేత్ర పర్యటన ద్వారా సైన్స్,కామర్స్, ఆర్ట్స్ విద్యార్థులు వారి వారి సంబంధిత సబ్జెక్టు సంబంధ విషయ పరిజ్ఞానాన్ని ప్రత్యక్ష అనుభవం పొంది, ఎక్కువ విజ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు. ఈ పర్యటనలో విద్యా ర్థులను ప్రోత్సహించిన అధ్యాపకులను అభి నందించారు. ఈ పర్యటనలో విద్యార్థులతో పాటు కళాశాల,వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ.సతీష్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డా.జీ.పురు షోత్తం, టీ.ఎస్.కే.సీ కోఆర్డినేటర్ డా.సీ.హెచ్. మారుతి, యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డా.సీ.హెచ్.తిరుపతి, ఎన్.సీ.సీ. ఏ.ఎన్.ఓ. లెఫ్టినెంట్ కల్నల్, కంజర్ల శ్రీలత, అధ్యాపకులు, సునీత, కే.అంజయ్య, యం.విజయ్ కుమార్, కే.సతీష్, జీ.రమేష్, వీ.వంశీ పాల్గొన్నారు.

## వాల్ రైటింగ్ రాసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టా రు. ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహిం




చనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గోడపై వాల్ రైటింగ్ రాశారు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకను పురస్కరించుకొని ఈ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను పార్టీ అభిమానులు, కార్య కర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సీ పేరుతో భూముల ఆక్రమణపై విచారణ జరపండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగం పేట గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో ప్రత్యేకాధికారి రామగిరి మండల తహసీ ల్దార్ పీ.సుమన్‌కు స్థానిక



కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తే చంద్రమౌళి, దాసరి శివ, నేదూరి సురేష్ ఫిర్యాదు చేశారు. బేగంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎస్సీ సామాజిక వర్గం పేరుతో గ్రామంలోని ఎస్సీల భూములను ఆక్రమించుకుని తానొక్కడే లబ్ధి పొంది మిగతా ఎస్సీల పొట్ట కొడుతున్నాడని ఫిర్యాదు చేశారు. ఎస్సీల భూములను లాక్కొని సదరు భూములను అమ్మకానికి పెట్టిన వ్యక్తిపై విచా రణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

**సూర్య ఎలిగేడు**



గ్రామాల్లోని ప్రతి బిజెపి కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి పార్టీని బలోపేతం చేసేం దుకు కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు కంకణాల జ్యోతిబసు బిజెపి ఆవిర్భావ దినోత్సవ కమిటీ కన్వీనర్ గాదె రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం ఎలిగేడులో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ బూతు స్థాయిలో ప్రతి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పదవులను దక్కిం చుకునేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఈ సమావే శంలో గుజ్జుల మల్లారెడ్డి, గంగయ్య,సత్తిరెడ్డి, మల్లేశం, తిరుపతి, పరశురాములు గౌడ్, సతీష్, అంజయ్య ,మనోహర్, రవీందర్ పాల్గొన్నారు.

## మూతపడిన మేడిపల్లి గనిని పరిశీలించిన అధికారులు

**సూర్య-గోదావరిఖని**

సింగరేణి ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉండేందుకు, సమీప గ్రామా ల ప్రజలకు ఎండాకాలంలో కూడా స్వచ్ఛమైన తాగునీరు



అందించాలని లక్ష్యంతో ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసే చర్యల్లో భాగంగా ఇటీవల సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం 'నీటి బిందువు-జలసింధువు' కార్యక్రమా నికి శ్రీకారం పుట్టిన పుట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బుధ వారం రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఆదేశాల మేరకు మూతపడిన మేడిపల్లి ఉపరితల గని పరిసర ప్రాంతాలలో సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో 7 ట్యాంకుల నిర్మానం కోసం అనువైన స్థలాలను అధికారుల బృందం పరిశీలించింది. ఈ బృందం గుర్తించబడ్డ ప్రదేశాలలో వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేయటం జరుగుతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ స్థలాల పరిశీలనలో ఏస్ఓటు జిఎం గోపాల్ సింగ్, ఎన్వి రాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి వర ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీతకార్మికుడికి గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని గోకుల్ నగర్‌కు చెందిన గీత కార్మి కుడు గర్రెపల్లి వెంకటేష్ (49) బుధవారం నూతుల కుంట కరకట్ట పై గల తాటి చెట్టుపై నుండి కళ్ళు కుండలను దించుతున్న సమయంలో కాలు జారీ కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న తోటి గీత కార్మికులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి చికిత్స కోసం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పీఎం సూర్య ఘర్ పై కొరవడిన అవగాహన

**సూర్య పాలకుర్తి**

ప్రధానమంత్రి సూర్య ఘర్ బిజిలి యోజనపై మండలంలో అవగాహన కొర బడింది. ఒకవైపు జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ ఈ ఉచిత విద్యుత్ పథకంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పేర్కొంటుండగా మండలంలో మాత్రం ఇంతవరకు ప్రజల్లో దీనిపైన అవగాహన కనపడటం లేదు. ఈ పథకం కింద ప్రజలు ఇంటి పైన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వటానికి ముందుకు వచ్చింది. రెండు కిలోవాట్ల ప్లాంట్‌తో 150 యూనిట్ల వరకు అలాగే మూడు కిలోవాట్ల యూని ట్తో 300 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చు. ఇంట పైన ఏర్పాటు చేసుకునే రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్‌కు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది 30,000 రెండు కిలోవాట్లకు, 60,000 మూడు కిలోవాట్లకు, 78,000 సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇవ్వటం గమనార్హం. మన అవసరాలకు మించి విద్యుత్ ఉన్నట్టయితే ప్రభు త్వానికి కూడా విద్యుత్ అమ్ముకునే వెసు లుబాటును కూడా ప్రభుత్వం కల్పిం చింది. కానీ ఈ పథకంపైన సరైన అవగాహన లేకపోవడంతో ఎవరు కూడా ముందుకు రావటం లేదని తెలుస్తుంది. విద్యుత్ శాఖ అధికారులు ఈ విష యంలో మరింత చొరవ తీసుకొని పీఎం సూర్య పథకం పైన జనాల్లో అవ గాహన పెంచాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## - 6గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం లంబాడిపల్లె,రేకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర రెండు గ్రామాల్లో పెద్ద ఎత్తున కొనసాగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో వాగ్దానం చేసిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని పాదయాత్రలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి మండల ఇన్చార్జి గడ్డం విలాస్ రెడ్డి కంఠముకంగా తెలిపారు.ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని,సార్వభౌమత్వ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులను అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్గ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగము కల్పించిందన్నారు.ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని,విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు.



ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు.అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్విధాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని,కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్నామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి,దాసరి ప్రవీణ్ కుమార్ నేత,వంగర మల్లేశం,కాటం సంపత్ రెడ్డి,గజ్జెల రాములు, అర్బన్ బ్యాంకు డైరెక్టర్లు ముక్క భాస్కర్, నాగుల, సతీష్,మార్క రాజు, మాజీ సర్పంచులు పిట్టల రజిత శ్రీనివాస్,శ్రీమూర్తి రమేష్,గ్రామ శాఖల అధ్యక్షులు గాదెపాక సునీల్,చందబోయిన సంపత్ యాదవ్,పూదరి వేణుగోపాల్ గౌడ్, వంటకాల సంపత్ రెడ్డి,మహమ్మద్ కుదుబుద్దిన్, ఎనగందుల లక్ష్మణ్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, కానవేని శివకుమార్,వంగ కనకయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు అందెమేకల పరశురాములు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహ్మద్ షాబుద్దీన్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయిని వేణుగోపాల్,బోయిని వంశీకృష్ణ,గట్టు ప్రశాంత్,ఖాతా తిరుపతి,మిట్టపల్లి ఆదర్శ్, బొమ్మగాని వెంకటేషము,ఇనుగాల కిష్టారెడ్డి, పిట్టల వెంకటరాజం,రొంటాల లావణ్య,చాడ మహిపాల్ రెడ్డి,వంగాల రాఘవరెడ్డి, వీరారెడ్డి,చందబోయిన రాజు యాదవ్,ఐరెడ్డి రాజిరెడ్డి,వర్ధ కొండల్ రెడ్డి,బద్దిపడిగే రాజిరెడ్డి, మాచమల్ల కిషోర్, చెంచల ప్రభాకర్,బాలకృష్ణ,జెట్టి సంపత్, పెసరి పరశురాములు, దొడ్డ రమణ,అరిగేల అనిల్, పెసరి వెంకన్న, జెట్టి రవీందర్,బొట్ల ముండయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## నిఫా, దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నిఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి, ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా




పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు.నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లా డుతూ నిస్వార్థంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజం ఎంతో బాగుపడుతుందన్నారు. సమాజానికి చేయుతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని, మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్, సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు. నిఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్న క్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరపున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లె రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్ ,దుర్గం శ్యామ్ బండారి వంశీ ,ఎం కుమార్ ఐలయ్య, యూత్ సభ్యులు, ఎన్జీఓ వాలంటీర్లు పాల్గొన్నారు.

---

## నూతన నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలో నేడు ప్రజా ప్రయోజనాల పరిరక్షణ సమితి కరీంనగర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడుగా అబ్దుల్ రెహమాన్ బిన్ మహమ్మద్ని నియామకం చేయడం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ సేవా స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ అవినీతి మీద పోరాడుతానని నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అమీర్కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.



---

## ఓదెల మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్య ఓదెల**

మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం రోజు తహసిల్దార్ కార్యాలయంతో పాటు బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి బాలుర వసతి గృహంలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉంచకుండా చూడాలని అన్నారు. బీసీ వసతి గృహంలో 9 లక్షల రూపాయలు చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పర్యటనలో కలెక్టర్ వెంట తహసిల్దార్ సునీత, జగదీష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ఆల్ ఇండియా 3వ ర్యాంకు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆంగ్ల భాషకు విశిష్టత ఉన్నదని, ప్రపంచంలో అత్యధిక జనాబా ఆంగ్ల భాషలో మాట్లాడుతారని, ఆంగ్ల భాష ద్వారా అంతర్జాతీయ ఖ్యాతిని సొంతం చేసుకుంటారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో విద్యార్థి జాతీయ స్థాయి యునిఫైడ్ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ఆల్ ఇండియా 3 వ ర్యాంకు సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు హాజరై మాట్లాడుతూ ఆంగ్ల భాష ద్వారా ఖ్యాతి పొందడమే కాకుండా ఉద్యోగ సాధన కూడా సులభతరం చేయగలుగుతామని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఆంగ్ల భాష ద్వారా ఆసక్తి కనబర్చడమే కాకుండా ధారళంగా మాట్లాడేందుకు కృషి చేసి ఉపాధి అవకాశాలను మెరుగు పర్చుకోవడం ద్వారా ఉత్తమంగా సమాజంలో ఉంటారని వారు తెలిపారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో హైదారాబాదికి చెందిన ప్రముఖ పోటీల సంస్థల అయిన యునిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించినటువంటి జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాఠశాలకు చెందిన ఎం. శివేన్ రెడ్డి, 7వ తరగతి, అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చి జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు సాధించడంతో పాటు రూ.10,000 నగదు బహుమతిని గెల్చుకోవడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ విజేతకు ప్రశంసా పత్రం బహుకరించారు.అపూర్వ విజయం సాధించిన విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి అభినందిస్తు భవిష్యత్లో మరిన్ని ఆదర్శనీయమైన విజయాలకు నాంధి వలకాలని ఆకాంక్షించారు.ఈ అభినందన సభలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## గణిత ఒలంపియాడ్లో జడ్పి హై స్కూల్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్

**సూర్య చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి డి.శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్లో బ్రాంజ్ మెడల్ సాధించాడు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల సహకారంతో ఇచ్చిన శిక్షణను సద్వినియోగం చేసుకొని దీకొండ శ్రీరుతిక్ గణిత ఒలంపియాడ్లో బ్రాంజ్ మెడల్ సాధించడం జరిగిందని తెలిపారు. సరైన శిక్షణతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చునని అందుకు ఉదాహరణ శ్రీరుతుక్ అని తెలిపారు.శ్రీరుతిక్ చురుకైన, క్రమశిక్షణ కలిగిన విద్యార్థి అని భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, పుష్పలత, సత్యనారాయణ, శారద, సుధారాణి, షరీఫ్, సమత, లక్ష్మి, వేణు, ఫర్హానా తదితరులు దీకొండ శ్రీరుతిక్ను అభినందించారు.

---

## నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

**- జిల్లా వ్యవసాయ అధికారి**

**సూర్య,చొప్పదండి**



రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి అన్నారు.చొప్పదండి మండల ఎరువుల,విత్తనాల,పురుగుమందుల డీలర్లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ డీలర్స్ సీడ్, ఎరువుల,పురుగు మందుల రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. అలాగే నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు మాత్రమే అమ్మాలని,ఎరువులు ఈపోస్ ద్వారా అమ్మాలని చెప్పారు.గడువు ముగిసిన స్టాక్స్ ఉండకుండా చూసుకోవాలని,లైసెన్సులు ఎక్స్పైరి లేకుండా చూసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ గంగాధరన్, ప్రియదర్శిని, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ పాల్గొన్నారు.

---

## అలరించిన శ్రీ వాగ్దేవి వీడ్కోలు సమావేశం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బుధవారం జరిగిన వీడ్కోలు సమావేశం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలతో అలరించింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున మనం కూడా కష్టపడి చదవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి,కొలిపాక రమేష్, జెల్ల సుధాకర్,వెంకటేష్,శ్రీనివాస్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆ పంచాయతీల పురోగతి భేష్...

**- నాటి సర్పంచులు, అధికారులకు కంగ్రాట్స్... - కష్టపడి పనిచేసిన సర్పంచులపట్ల పాలకుల వివక్ష**
**- పెండింగ్ బిల్లులు చెల్లించకుండా వేధిస్తారా? - తక్షణమే బిల్లులు చెల్లించండి**
**- లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదు - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సుస్థిర అభివృద్ధి సాధనలో భాగంగా "గ్రామ పంచాయతీ పురోగతి"లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 6 గ్రామాలు ర్యాంకులు సాధించడం హర్షణీయం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తెలంగాణలో 25 గ్రామ పంచాయతీలు ర్యాంకులు సాధిస్తే వాటిలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తిమ్మాపూర్, బండపల్లి(చందుర్తి మండలం), గంగ్రపల్లి (జమ్మికుంట మండలం), బల్వంతపూర్ (మల్యాల మండలం), రుద్రంగి, ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీలు మెరుగైన ర్యాంకులు సాధించడం సంతోషదాయకం. ఆయా పంచాయతీల అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన నాటి సర్పంచులు, అధికారులకు నా అభినందనలు.



ఇతర పంచా యతీలు కూడా సుస్థిర అభివృద్ధి సాధన కోసం క్రుషి చేయాలని కోరుతున్నానని అన్నారు.అదే సమయంలో పంచాయతీల అబి.వృద్ధి, ప్రజలక మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అహర్నిశలు కష్టపడిన మాజీ సర్పంచులపట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలకులు తీవ్రమైన నిర్లక్ష్యాన్ని చూపడం సహించరాని విషయం. ప్రజల కోసం అప్పులు చేసి, ఆస్తులమ్మి పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు ఏళ్ల తరబడి పెండింగ్ బిల్స్ చెల్లించకపోవడం దుర్మార్గం. ఇకనైనా వెంటనే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా. లేనిపక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ సర్పంచులు కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పడం తథ్యం అని అన్నారు.

# డివిజన్లను శాస్త్రీయ పద్ధతిలో ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు వినతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరపాలక సంస్థలో కొత్తగా విలీనమైన గ్రామాలను కలుపుకొని నూతనంగా ఇంకో ఆరు డివిజన్లను చేస్తూ మొత్తం 66 డివిజన్లకు గాను నగరాన్ని విభజిస్తున్న సమయంలో మున్సిపల్ అధికారులు డివిజన్ల బౌండరీలను నిర్ధారిస్తూ తయారు చేసినట్లుగా సోషల్ మీడియా ద్వారా బయటికి రావడం జరిగింది. దానిని పరిశీలించినట్లయితే నగరంలోని రోడ్లను బేస్ చేసుకొని చేసినట్లుగా కాకుండా ఇంటి నెంబర్లను, రెవెన్యూ డివిజన్ పద్ధతిలో డివిజన్లను ఏర్పాటు చేసినట్టుగా కనిపిస్తున్నది. అలా చేయడం వలన సానిటేషన్‌కు చాలా ఇబ్బందులు ఏర్పడతాయని డివిజన్లో మెరుగైన సేవలను అందించలేమని మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ నాయకులు కంసాల శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ చావత్ బాజ్పేయిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. నూతనంగా ఏర్పాటు చేయబోయే డివిజన్లకు సరిహద్దులు ఆ డివిజన్లో ఉన్న రోడ్లను బేస్ చేసుకొని చేయాలని కోరారు.



ఇంటి నంబర్ల ద్వారా చేస్తే ఒక్కొక్క డివిజన్లో ఒక ఆకృతి వస్తుందని, కొన్ని డివిజన్లకు ఆకృతి కుదరదని దానివలన మున్సిపల్ కార్మికులు రోడ్ల ఊడవడం గాని డ్రైనేజీలు క్లీన్ చేయడం గాని వాటర్ సప్లై కానీ మెరుగ్గా చేయలేరని ప్రస్తుతం 20 రోజులకు ఒకసారి డ్రైనేజ్ క్లీన్ చేస్తున్నామని... డివిజన్లను ఇంటి నెంబర్ల ద్వారా విభజిస్తే 45 రోజులకు ఒకసారి డ్రైనేజీ క్లీన్ చేసే పరిస్థితులు వస్తాయని తెలిపారు. డివిజన్లో ఈ చివరి ఇంటి నుండి ఆ చివరి ఇంటి వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్ల దూరం ఉందని ఎలా ఉంటే మెరుగైన సానిటేషన్ ఎలా సాధ్యం అవుతుందో ఆలోచించాలని కోరినారు.ముఖ్యంగా 100 ఫీట్ల రహదారిని దాటి కొన్ని డివిజన్లోని కొన్ని గల్లీలను కలిపినారని అలాగే ఎనిమిది ఫీట్ల ఆ రోడ్డు ఉన్న గల్లీలో విభజన చేశారని తెలిపినారు. 20 ఫీట్ల రోడ్డు 30 ఫీట్ల రోడ్డు నలబై ఫీట్ల రోడ్డు 100 ఫీట్ల రోడ్డు ఈ విధమైన రోడ్లను బేస్ చేసుకుని డివిజన్లను ఏర్పాటు చేయాలను కోరగా.. కమిషనర్ స్పందిస్తూ సోషల్ మీడియాలో వచ్చిన వాటిని నమ్మాల్సిన అవసరం లేదని మేము అధికారికంగా తెలియజేసి ప్రజలకు ఏమైన అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామని ఆ సమయం కూడా ఇస్తామని తెలిపారు. అలాగే మొదటి ప్రియార్టిగా రోడ్లనే బేస్ చేసుకుంటామని..డివిజన్ లో ఏర్పాట్లు ఎలాంటి తప్పులు జరగవని హామీ ఇచ్చినారు.

# రాజ్యాంగ ఫలాలు పొందడం ప్రతి పౌరుడి హక్కు

**సూర్య, వీణవంక**

దేశంలోని పౌరులందరికి రాజ్యాంగ ఫలాలు అందాలని, బిజెపి మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తూ, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలం కిష్టంపేట, రెడ్డిపల్లి, కనపర్తి, వల్భాపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. గ్రామాల్లోని వీధి వీధికి తిరుగుతూ బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని ఏ విధంగా అవమానపరుస్తుందో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడంలో బిజెపి రాజకీయాలు చేస్తోందని న్యాయ్ భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ దేశ ఐక్యతను చాటి చెప్పారని అన్నారు.



పార్లమెంట్‌లో బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్‌ను అవమానపరిచారని, తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర ద్వారా బిజెపి చేస్తున్న అరాచకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, ఐలయ్య యాదవ్, ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్ గౌడ్ గౌడ్, ఎండి.రషీద్, యూత్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు సతీష్ యాదవ్, కొత్తిరెడ్డి లావణ్య, సౌందర్యమ్మ, నల్ల కొండాల్ రెడ్డి, మైపాల్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, రమేష్, అడిగొప్పల సంపత్, నాగరాజు, యాదగిరి, శ్రీనివాస్, పోరెడ్డి తిరుపతి రెడ్డి, రాకేష్ కుమార్, స్వామి, విద్యాసాగర్, సమ్మిరెడ్డి సింగిరెడ్డి, మహేందర్, పైడి కుమార్, ప్రేమ్ సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్టర్ సంపత్ రావుపై విచారణ జరిపిన ఆర్డీ.ఎం.ఏ.

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఫిట్టర్ సంపత్ రావు అర్హతలు లేకున్నా ఫిట్టర్ ఉద్యోగం చేస్తున్నా డన్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపారు.పట్టణానికి చెందిన పబ్బు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఆర్డి.ఎం.ఏ. షాహిద్ మసూద్ విచరణ చేపట్టారు. పిట్టర్ సంపత్ రావు,ఫిర్యాదు దారు పబ్బు శ్రీనివాస్‌లను పూర్తిగా విచారణ జరిపారు.ఫిట్టర్ విధులకు కావలసిన ఎటువంటి పత్రాలు లేకండా విధులు నిర్వహిస్తున్నారని, ఇచ్చిన ఫిర్యాదు అధారంగా విచారణ చేపట్టినట్లు ఆయన తెలిపారు. సంపత్ రావు యొక్క ఐటిఐ సర్టిఫికేట్ పరిశీలన చేశారు.ఈ సందర్భంగా ఆర్డీ.ఎం.ఏ మాట్లా డుతూ పూర్తి నివేదకను సి.డి. ఏం.ఏ. అధికారికి అందజేయనునట్లు తెలిపారు. విచారణలో కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్,జి రాజి రెడ్డి,గుర్రపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వల్భాపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామలో జనవికాస ఆధ్వర్యంలో వడ్డేపల్లి శ్రీమతి - శ్రీనివాస్ సహకారంతో బుధవారం చలివేంద్రం ప్రారం భించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో రహదారులలో వెళ్లే పాఠశాలల కోసం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఈ చలివేంద్రం ఇక్కడున్న వారికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. జన వికాస చేసే కార్యక్రమాలు మహిళ అభివృద్ధి, ఉన్నతిని పెంపొందించడంలో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, జమ్మికుంట నియోజకవర్గ మేనేజర్ సులోచన, కో ఆర్డినేటర్ స్వాతిలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్ /కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలో అలుగునూరు అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ పక్వాడ్ ప్రోగ్రాం, ప్రీస్కూల్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు పొందే ఆహారం గురించి గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు వివరించనైనది ప్రీస్కూల్ మేళలో పిల్లలకు అసెస్మెంట్ కార్డ్స్ తల్లులకు ఇవ్వడం జరిగినది. తల్లుల ముందు పిల్లల చేత ప్రీస్కూల్ యాక్టివిటీస్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు, తల్లులు, సిడిపిఓ, స్కూల్ హెచ్ఎం,ఐసిడిఎస్ సూపర్వైజర్ సుల్తానా, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ప్రణీత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొనడం జరిగినది.

## శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలోని లక్ష్మీపురం లోని శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో ప్రీ ప్రైమరీ యూకేజీ విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలు జరిగాయి. యూకేజీ విద్యార్థులు వారి ప్రీ ప్రైమరీ కోర్సును పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ వేదం ఉన్నత పాఠశాలలో తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్యనందిస్తూ విద్యార్థులకు కావలసిన అన్ని నైపుణ్యాలను నేర్పుతు, యూకేజీ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద తల్లిదండ్రులు చాలా ఉల్లాసంగా గడిపారు. ఏవో ప్రతాప రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## వర్క్ సైట్ స్కూల్స్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేత

**సూర్య, చొప్పదండి**

జిల్లా కలెక్టర్ దీశా నిర్దేశంలో భాగంగా చొప్పదండి మండలంలోని వర్క్ సైట్ స్కూల్స్ గుమ్లాపూర్‌లో 40 మంది విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఇచ్చిన బ్యాగులను విద్యార్థులకు అందచేసినట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు తెలిపారు.అంతేకాకుండా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు డ్రాయింగ్ బుక్స్ స్కెచ్ లు, సన్న బియ్యంతో భోజనాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ పాఠశాలలకు వస్తున్న విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన చేయడం జరుగుతుందని తెలిపారు.వసతుల పట్ల విద్యార్థులు సంతృప్తిగా ఉన్నారని తెలిపారు.త్వరలో ఇటుక బట్టీల యజమానుల సహాయ సహకారాలతో స్పోర్ట్స్ యూనిఫామ్ ఒక్కో విద్యార్థికి ఒక కిట్టు అందజేస్తారని కలెక్టర్ చెప్పారని తెలిపారు.

## ఘనంగా ఎన్ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ జెండాను ఎన్ఎస్‌యుఐ నాయకులు ప్రశాంత్ యాదవ్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసే సంస్థ ఎన్ఎస్‌యుఐ అని అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షుడు హనుమ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మోరే అజయ్, ప్రధాన కార్యదర్శి గుండరపు మహేష్, మండల అధ్యక్షులు బొంగురు కుమార్, నాయకులు ఎడ్ల అఖిలేష్, కొలుపుల శ్రీకాంత్, సంపత్, బన్నీ, రాం మోహన్, వైనాల వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్లకు సన్మానం

**సూర్య గన్నేరువరం**

గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుళ్లుగా పనిచేస్తున్న నగేష్, మిత్యలకు హెడ్ కానిస్టేబుల్స్ గా ప్రమోషన్ పొంది తధుపరి మెదక్, కామారెడ్డి జిల్లాలకు బదిలీ అయిన సందర్భంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ రాధాకిషన్, హెచ్సి భాస్కర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సొగసు చూడ తరమా..

## - ఛిద్రమవుతున్న స్థానిక రహదారులు
## - అవస్థలు పడుతున్న స్థానికులు
## - నేతల వార్డుల్లో సూపర్ రహదారులు



**సూర్య కోరుట్ల టౌన్**

**పట్టణంలోని రహదారుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. రహదారుల సొగసు ప్రజలకు విసుగు తెప్పిస్తోంది. దాదాపుగా అన్ని వార్డులలో అంతర్గత రహదారుల పరిస్థితి ఇలాగే ఉండగా, కొన్ని ప్రధాన రహదారుల్లో గల బిటి రోడ్లు ప్రజలకు చుక్కలకు చూపిస్తూ బొక్కల నొప్పులు తెప్పిస్తున్నాయి. ఈ క్రమంలో కోరుట్ల పట్టణం లోని పలు రహదారులపై సూర్య ఫోకస్...**

వివరాల్లోకి వెళితే రోజురోజుకీ కోరుట్ల పట్టణ జనాభా పెరుగుతూ ఉంది. అన్నీ రహదారులు రద్దీగా దర్శనమిస్తున్నాయి. అయితే మౌళిక వసతులు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయి. బల్దియా నేతలు,అధికారులు స్థానిక రహదారులను పెద్దగా పట్టించుకోని నేపథ్యంలో వాటి పరిస్థితి నానాటికీ దిగజారిపోతోంది.

### - ఛిద్రమవుతున్న స్థానిక రహదారులు

పట్టణంలో మిషన్ భగీరథ పనుల క్రమంలో దాదాపుగా అన్ని వార్డులలో సీసీ రోడ్లు ఆనవాళ్లు కోల్పోయాయి.తవ్వకం జరిపిన మేరకు ప్యాచ్ వర్క్ పనులు చేసినా అప్పటికే దారుణంగా ఉన్న



ఆయా రహదారులు ప్రస్తుతం మరింత అధ్వానంగా మారి ప్రయాణం చేయడానికి నరక ప్రాయంగా ఉన్నాయి.అలాగే పలు రద్దీ మార్గాలలో గల బిటి రోడ్లు సైతం పూర్తిగా ఉనికి కోల్పోయి గుంతలమయమైనాయి. వీటిలో ప్రధానంగా అంగడి బజార్ నుండి జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారి,ప్రకాశం రోడ్డులోని రహదారి,టీచర్స్ క్లబ్ రోడ్డు మొదలైనటువంటి నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన రహదారులు ఛిద్రమైపోయాయి.అడుగడగునా గుంతలే దర్శనమిస్తున్నాయి. ఈ మార్గాలలో ఉన్న బిటి రోడ్లు పూర్తిగా ధ్వంసమై వాహనదారులకు ప్రమాదకంగా మారాయి.

### - అవస్థలు పడుతున్న స్థానికులు...

ముఖ్యంగా కోరుట్లలో వారసంత నిర్వహించే జూనియర్ కళాశాలకు వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది.అడుగడుగునా ఉన్న గుంతలతో వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారు.ముఖ్యంగా అంగడి రోజున అడుగు తీసి అడుగు వేయనంత రద్దీ ఉంటుండగా ఆ రద్దీకి తోడు ఈ గుంతలు వెరసి ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సందర్భాలు కూడా ఉన్నాయి. అలాగే పలు ఆసుత్రులు, పాఠశాలలు, ఫంక్షన్ హాల్స్ కు వెళ్లే ప్రధాన మార్గంగా ఉన్న ప్రకాశం రోడ్డు పరిస్థితి, ప్రకాశం రోడ్ నుండి బ్రహ్మం గారి గుడికి వెళ్లే దారి మట్టి రోడ్ అధ్వానంగా మారాయి. వర్షం కాలం అయితే ఈ దారి బురదమయంగా మారి గుంతలలో నీరు నిండిన ఈ రహదారులు వాహానాదారులకు బొక్కల నొప్పులు తెప్పిస్తున్నాయి. ఇక బస్టాండ్ ఎదురుగా ఉన్న అత్యంత ప్రధానమైన వ్యాపార మార్గంగా ఉన్న టీచర్స్ క్లబ్ రోడ్ పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. కోరుట్లలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ రహదారి పూర్తిగా ఆనవాళ్లు కోల్పోయి ప్రజలకు అవస్థలు కలిగిస్తున్నది. ఇలా ఏ వీధి చూసినా ఏమున్నది అందం.. ప్రతీ వీధి రహదారి సమస్తం గుంతలమయం అన్నట్లుగా పరిస్థితి తయారైంది.

### నేతలు ఉన్నచోట..

స్థానికంగా బల్దియాలో ఓ ముఖ్యనేత ప్రాతినిధ్యం వహిస్తున్న రహదారికి మాత్రం ఇటీవలే మహర్దశ పట్టింది. హైవే నుండి రైల్వే స్టేషన్ వరకు వెళ్లే ఓ వీధి, దాని అనుబంధ వీధుల రహదారి రూపు పూర్తిగా మారిపోయింది.ఎంతో లోతులో ఉన్న ఆ రహదారి నేడు మంచి ఎత్తులో, మంచి నాణ్య తతో నిర్మితమై కోరుట్ల లోనే అత్యుత్తమ సీసీ రహదారి గల మార్గంగా రూపుదిద్దుకుంది. మోడల్ రహదారిగా నిలిచిన ఈ రోడ్డు స్థాని కంగా చర్చనీయమైంది. వడ్డించేవాడు మన వాడైతే అన్న చందంగా ఈ వార్డు మంచి రహ దారులకు నోచుకుంది. అయితే ఇదే పరిస్థితి అన్ని రహదారులకు ఉంటే బాగుంటుందని, నేతలందరూ కూడా ఇలాంటి రోడ్లు వేయించి ప్రజల అవస్థలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ కార్యాలయంలో ఆధ్యాత్మిక శోభ

## - హనుమాన్ దీక్ష దారులకు భిక్ష ఏర్పాటు చేసిన కేటీఆర్. - స్వాములతో కలిసి అన్న ప్రసాద స్వీకరణ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్లో ఆధ్యాత్మిక శోభ వెల్లువిరిసింది. హనుమాన్ భక్తుల భజనలు,కీర్తనలతో పార్టీ కార్యాలయం మారుమోగింది. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని స్వామి దీక్షలు చేపట్టిన హనుమాన్ స్వాములకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి,స్థానిక



ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు బుధ వారం బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కార్యాలయం అనుబంధంగా ఉన్న ఫంక్షన్ హాల్ లో స్వామివారికి పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్ హనుమాన్ భక్తులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాలధారులతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నియమ నిష్ఠలతో హనుమాన్ మాల ధరించి దీక్ష చేపట్టిన స్వాములకు బిఆర్ఎస్ పార్టీ తరఫున భిక్ష ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నా న్నారు. అంజన్న కృప కటాక్షాలు సిరిసిల్ల ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సుమారు రెండువేల మందికి పైగా హనుమాన్



దీక్ష చేపట్టిన స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొని భిక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళాచక్రపాణి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ తోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

వేసవి కాలంలో ప్రయాణికులకు , కలెక్టరేట్ కు వచ్చే సందర్శకులకు ఇబ్బందులు కలగకుండా బస్ స్టాప్ వద్దఏర్పాటుచేసిన చలివేంద్రంను బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ వేణుతో కలిసి ప్రారంభించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ మీదుగా ప్రయాణించే ప్రయాణికులకు వేసవి కాలంలో చలివేంద్రం ఉపయోగ పడుతుందని, చలి వేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు వినియోగించవద్దని, చల్లని నీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ పరిశ్రమ

## - ఈనెల 11న ప్రారంభించనున్న నలుగురు మంత్రులు
## - ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో టెక్స్ పోర్ట్ గార్మెంట్ యూనిట్ ను రాష్ట్ర మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. ఈ సందర్భంగా అపెరల్ పార్క్ ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ నెల 11వ తేదీన శుక్రవారం జిల్లా ఇన్చార్జి మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఆయా శాఖల మంత్రులు పార్కులోనే టెక్స్ పోర్ట్ యూనిట్ ను ప్రారంభిస్తారని వెల్లడించారు. మంత్రుల రాక సందర్భంగా ఏర్పాట్లను కలెక్టర్ రెవెన్యూ పోలీస్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రారంభ మనంతరం సభ నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ శాఖ అధికారులు, పోలీస్ శాఖ వారు బందోబస్తు ఇతర పనులను చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ రాధాబాయి, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిరిసిల్ల నాయబ్ తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభివృద్దే ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యం

## - మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి.
## - నిరుపేద ఇంట్లో సన్న బియ్యం బువ్వ భుజించిన ఎమ్మెల్యే, కలెక్టర్‌లు

**సూర్య. ఇల్లంతకుంట**

ప్రజలు అన్నీ రంగాల్లో అభివృద్ధి పథం కొనసాగించాలనే,ప్రతిష్టత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు వున్న వారందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణి తో పాటు వివిధ రకాలతో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతుందని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు అన్నారు.బుధవారం మండలం లోని సిరికొండలో ఇల్లు లేని నిరుపేద లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, ఇల్లంతకుంటలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణలక్ష్మి, సాధి ముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అన్ని విధాలా నిధులు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లు, వైద్య ఖర్చులకు సి ఎం ఆర్ ఎఫ్, ముందస్తుగా ఎల్ ఓ సి ని కేవలం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు ప్రభుత్వం  మంజూరు చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఇల్లంతకుంట బస్టాండ్, టి జి బి అవరణాల్లో కె పి ఏస్ వారు ఏర్పాటు చేసిన చలి వేంద్రాలను ప్రారంభించారు. అనంతరం మండల కేంద్రం లోని మల్లమారి భార్గవి-గణేష్ ఇంట్లో వారి కుటుంబ సభ్యులతో కలిసి సన్న బియ్యం తో వంట మధ్యాహ్న భోజనం మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు భుజించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేషాద్రి,తహసీల్దార్ ఫారుఖ్, ఎంపిడిఓ శశికళ,మాజీ ఎంపిపి లు వూట్కూరి వెంకటరమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి,పి ఆర్ ఏఇ లు రాజేష్, రమేష్,ఐకేపీ ఏ పి ఎం వాణిశ్రీ, ఏ ఎం సి మాజీ చైర్మన్ మామిడి సంజీవ్, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, రమేష్,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకన్న,చిట్టీ ప్రదీప్ రెడ్డి,మహిళ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు వెలిశాల జ్యోతి, ఏఎంసి డైరెక్టర్ అయ్యన్నగారి సత్య రెడ్డి, వివిధ గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

## - జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ - రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ తోనే సాధ్యం

## - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలం యూసఫ్ నగర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా యూసఫ్ నగర్ గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేయించి యూసఫ్ నగర్ గ్రామం నుండి ప్రజలతో కలిసి తిమ్మాయపల్లి వరక రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర యూసుఫ్ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాద యాత్ర చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లు ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవి ధాన్ కార్యక్రమంలో భాగంగా యూసుఫ్ నగర్ గ్రామంలో నుండి తిమ్మయపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేపట్టడం జరుగుతుందని రాజ్యాం గాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపం చంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులను అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్గ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిణామాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతు



న్యాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనగడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తి గా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేర కు అధికారంలోకి వచ్చిన వెంటనే 500 రూపా యలకే గ్యాస్ సిలిండర్ 200 రూపాయల వరకు ఉచిత విద్యుత్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం రైతు రుణమాఫీ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు కావున రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజ లకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమ ంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారా యణ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్య క్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి ముక్కెర లింబాద్రి గుగ్గిళ్ల సురేష్ ప్రియాంక మండల మహిళా అధ్య క్షురాలు అచ్చ లావణ్య నగునూరి గంగాధర్ ఏలే టి శాశిందర్ రెడ్డి బొల్లె నర్సయ్య యూత్ కాం గ్రెస్ మండల అధ్యక్షులు ఇంద్రాల హరీష్ గంగా నర్సయ్య నవీన్ రెడ్డి రాకేష్ రెడ్డి హైస్ర గణేష్ తిమ్మయ్య పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటి ఉపసర్పంచ్ వెంకటి పల్లపు అశోక్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యూసుఫ్ నగర్ గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మానేరు వాగులో చెక్ డ్యాం పునర్నిర్మించాలి

### - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### - దెబ్బతిన్న కరకట్టను ఈ.ఎన్.సీ శంకర్ తో కలిసి పరిశీలన

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల మానేరు వాగులో దెబ్బతి న్న చెక్ డ్యాంను పునర్నిర్మించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదే శించారు. సిరిసిల్ల పట్టణ సమీపం లోని మానేరు వాగులో సాయిబాబా ఆలయం సమీప ంలో దెబ్బతిన్న చెక్ డ్యాంను కలెక్టర్, ఈఎన్ సీ శంకర్ తో కలిసి బుధవారం పరిశీలించారు. వెంటనే పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. మానేరు బ్రిడ్జి నుంచి సాయి బాబా ఆలయం వరకు మూడు కిలోమీటర్ల పొడవు కరకట్ట పునర్నిర్మాణాన్ని ప్రారంభించా లని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మానేరు వాగులో నిర్మించిన చెక్ డ్యామ్ కొట్టుకపోగా, వరదల తాకిడికి నిర్మాణ దశలో ఉన్న కరకట్ట సైతం దెబ్బతిన్న సంగతి తెలిసిందే.కాగా చెక్ డ్యాములు,కరకట్టను పునర్ నిర్మించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ.ఈ.లు అమరేందర్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలు తొలగింపు

**సూర్య మేడిపల్లి/భీమారం**



భీమారం మండలకేంద్రంలో కొందరు భూకబ్జా దారులు అక్రమ కట్టడాలు కట్టారని, వరి ధాన్యం కొరకు ఏర్పాటు చేసుకొన్న బీట్ భూమిలో ప్రభుత్వ ఆసుపత్రి కట్టవద్దని రైతులు,ప్రజలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి సోమవారం రోజు ఆందోళనకు దిగ సర్వే నంబర్ 1308 లో అక్రమ కట్టడాలు కట్టారని,వాటిని తొలగించి ప్రభుత్వకార్యాలయాలు కట్టడానికి వినియోగించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.వెంటనే తహసీల్దార్ పోలీసుల సహాయంతో జె సీ పి తో బుధవారం రోజు అట్టి అక్రమ కట్టడాలను తొలగించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఎవరు అక్రమంగా కట్టడాలు కట్టవద్దని,ఎవరైనా అక్రమంగా నిర్మాణాలు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## కొంపముంచిన కోడిపుంజు

### -బావిలో పడి వ్యక్తి మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని సిద్దిపల్లె గ్రామానికి చెందిన నామని రాజేశం (70) అనే వ్యక్తి బుధ వారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నా యి. నామని రాజేశం సిద్దిపల్లెలోని తన వ్యవసాయ భూమిలో సాగు చేసిన వరి పంట కోతకు రావడంతో సాంప్రదాయ పద్ధతిలో కోడిపు ంజు ను కొనుక్కుని పోత లింగన్న గుడి వద్ద కోసేందుకు సంచిలో నుండి కోడి పుంజును బయటకు తీశారు. ఈ క్రమంలో కోడి పుంజు ఎగిరిపోయి ంది. దానిని దొరకబట్టే క్రమంలో ఎగిరిన కోడి పుంజు బావు లోకి దూకిం ది. దానిని పట్టుకునే క్రమంలో రాజేశం ప్రమాదవశాత్తు కాలు జారి వ్యవసాయ బావిలో పడిపోయాడు. ఆ సమయంలో ఆ ప్రాంత ంలో ఎవ్వరు లేకపోవ డంతో రాజేశం బావిలోనే మృతి చెందాడు. కోడి కోయడం కోసం పొలం వద్దకు వెళ్లి తిరిగిరాక పోవడంతో కుటుంబ సభ్యు లు వెళ్లి పరిశీలించగా ఆ బావిలో పడిపోయినట్లు గుర్తించారు. ఈ మేరకు కమాన్ పూర్ పోలీసులకు సమాచారం అందించగా వారు సంఘటన స్థలా నికి చేరుకొని పర్యవేక్షిం చారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ బావిలో నుంచి రాజేశం మృతదేహాన్ని బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కమాన్ పూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్యాల పోచయ్య బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందగా విషయం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు భౌతిక కాయానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారుఆయన వెంట కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆదిరెడ్డి రామలింగారెడ్డి ముత్యం శంకర్ గౌడ్ మ్యాక లక్ష్మణ్ తాళ్ల హరినాథ్ దూస వెంకన్న కొండపత్తిని అనిల్ పాల్గొన్నారు.

## ఘనంగా జైభీమ్ జై సంవిధాన్ ప్రతిజ్ఞ చేయించిన జువ్వాడి నర్సింగ్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**

జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం లో భాగంగా కోరుట్ల నియోజకవర్గం లోని యూసఫ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కుట్లు నియోజకవర్గ ఇంచార్జ్ జువారి నర్సింగ్ రావు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై బాపు జై భీమ్ నిదానాలతో జై భీమ్ సంఘ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం జువ్వాడి నర్సింగ్ రావు, కోరుట్ల మండలం యూసఫ్ నగర్ గ్రామ ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేసి యూసఫ్ నగర్ నుండి తిమ్మాయ్యపల్లి గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించి తిమ్మాయ్యపల్లి గ్రామ ప్రజల తో కలిసి ప్రతిజ్ఞ చేసి అయిలాపూర్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## కుల సంక్షేమ సంఘ భవనాన్ని ప్రారంభించిన

### - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణంలో దక్కలి కుల సంక్షేమ సంఘ భవనాన్ని బుధవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిధిగా విచ్చేసి భవనాన్ని ప్రారంభి ంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడే ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు.అంతే కాకుండా అసంపూర్తిగా ఉన్న ప్రతి కుల సంఘ భవనానికి నిధులు మంజూ రు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజ ం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్,ఎంబెరి నాగభూషణం, ఆడెపు మధు, మోర్తాడ్ లక్ష్మీనారాయణ,బద్ది మురళి,పేట భాస్కర్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు,కార్యకర్తలు,దక్కలి కుల సంఘ నాయకులు రాజమొగిలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ కాంపౌండ్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల అర్బన్ మిషన్ కాంపౌండ్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కేంద్రం కు వచ్చే లబ్దిదారులకు తల్లి పాల ప్రాముఖ్యత ప్రసవానంతరం వీలైనంత త్వరగా తల్లిపాలు ఇవ్వడం మొదటి ఆరు నెలలు తల్లిపాలు ఇవ్వడంపై అవగాహన మొదటి 1000 రోజుల పోషకాహారం ఆహారం యొక్క ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు సంరక్షకులకు ఈ సందర్భంగా సూపర్వైజర్ స్వరూప రాణి వివరించడం జరిగింది. అంతే కాకుండా అనుబంధం ఆహార పద్ధతులు వ్యాధినిరోధకత 0 బి 2 సంవ త్సరాల పిల్లలకు కొలతలు తనిఖీ చేయడం గ్రోత్ మానిటరింగ్ చేసి వారి యొక్క పెరుగుదల పరిరక్షణ గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగి ంది. ఈ పోషణ పక్వాడ కార్యక్రమం ఏప్రిల్ 8 నుండి 22 వరకు రోజు వారి షెడ్యూల్ ప్రకారం ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించబ డునని సూపర్వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మమత, రజిత, హారిక, ఏఎన్ఎం ఉజ్వల, ఆశా కార్యకర్తలు సావిత్రి, యమునా, ఆయమ్మ జమున, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణం

### - కళ్యాణానికి హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవాన్ని ముదిరాజ్ సంఘం సభ్యులు వైభవంగా నిర్వహించారు. బుధవారం లోక కళ్యాణార్థం పెద్దమ్మతల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాలు నడుమ ముత్యాల పందిరిలో ఘనంగా జరిగింది. కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల నర్సయ్య సంఘ సభ్యులు కేటీఆర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి భక్తులు ఒడిబియ్యం కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు నాయకులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

వరి కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిపడా టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందు బాటులో ఉంచాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిర్వాహకులకు సూచిం చారు. బుదవారం మండలంలోని పోసాని పేట, భూషన్ రావు పేట లో ఫాక్స్ ఆధ్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత, భూషన్ రావు పేట ఫాక్స్ అధ్యక్షుడు లోక బాపు రెడ్డి లతో కలిసి ప్రారంబి ంచారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రైతు లు కష్ట పడి పండించిన ధాన్యాన్ని సరైన మద్దతు ధరకు విక్రయించేదానికి రాష్ట్ర ప్రభుత్వం



ముందస్తుగానే కోనుగోలు కేంద్రాలను ప్రారంబి స్తుందని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్ప ంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కోనుగోలు కేంద్రాలను కేటాయించందని పేర్కొన్నారు. రైతు లకు పెద్ద పీట వేస్తున్నారని రేవంత్ ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడా లు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. సన్న వడ్లు పండించే రైతులకు ప్రోత్సహించడానికి ప్రతి క్వింటాలు కు రూ: 500 బోనస్ ఇస్తుందని, రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాల కోసం రూ: 21వేల కోట్ల మేరకు రుణ మాఫీ చేయడం జరిగిందని అన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ప్రారంభిం చామని అన్నారు. రైతు పండించిన చివరి గింజ వరకు కోనుగోలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, ఆర్డీవో జీకెందర్ రెడ్డి, తహసీ ల్దార్ వినోద్ కుమార్,ఏపీఎం నరహరి, ఫాక్స్ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు, రెత్కతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

**సూర్యమల్యాల**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ లన్నీ నెరవేర్చాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. భారతీ య జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకొని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మల్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో సమావేశంలో నిర్వ హించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. ప్రభుత్వం ఏర్పాటై 16 నెలలు పూర్తయిన ఇప్పటివరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. అధికా రం వచ్చాక మేనిఫెస్టోని విస్మరించారన్నారు.



రైతుబంధు, రుణమాఫీ, పంటలకు బోనస్ అసంపూర్ణంగానే అమలు చేశారన్నారు. రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నిక ల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ప్రజలకు ఇచ్చి న హామీలను నెరవేర్చకపోతే రాబోవు రోజుల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం మల్యాల మండల కేంద్రానికి చెందిన భోగ రామకృష్ణ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద బిజెపి బూత్ అధ్యక్షులకు హెల్మెట్లు లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పొన్నం సాయి కుమార్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు నేరెళ్ల శ్రావణ్, బొట్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. ముదుగంటి అనిత. రాజు రెడ్డి. కో కన్వీనర్లు నులుగొండ సురేష్. కొక్కెర మల్లేశం యాదవ్. కటకం లత. రమ. కోన శ్రీనివాస్. రాచర్ల రామన్న తదితరు లు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

**సూర్య ఎండపల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.



బుధవారం మండలంలోని ఉండేద గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రం అమలు చేయ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందని, ఇది యావత్ దేశంలో మరెక్కడ లేదని ప్రథమంగా తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలోఇంచార్జ్ పంచాయతీ సెక్రెటరీ జ్యోతి, సెక్రెటరీ సంజీవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ సదానందం, మాజీ ఉపసర్పంచ్, తుడిచెర్ల వినోద్, సుధాగోని శ్రీనివాస్, చిలుక శ్రీకాంత్, హరీష్ , శ్రీనివాస్ , అంజయ్య,మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్, గుంటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండి యా 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహిం చారు.ఎన్ఎస్ యుఐ 55వ దినోత్సవాన్ని జిల్లా కేంద్రమైన



అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎన్ఎస్ యుఐ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ కోఆర్డినేటర్ అవేజ్ మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా అధికారంలో ఉన్నా లేకున్నా విద్యార్థుల సమస్యల పట్ల ఉద్యమస్తున్న పార్టీ ఎన్ ఎస్ యుఐ అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు సాయిప్రసాద్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు అల్లం సాయి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళ్ళపల్లి మండలాధ్యక్షుడు జలగం ప్రవీణ్, వైద్య శివప్రసాద్,గోలి వెంకటరమణ,ముస్తఫా, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన

**సూర్య మల్యాల**

మల్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పామా యిల్ పంట సాగు లాభాల పై రైతులకు అవగా హన సదస్సు నిర్వహించారు. అవకాశం ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా పామాయిల్ సాగు చేపట్టా లని ,



ఈ పంట సాగు చేస్తే మంచి లాభాలు పొందవచ్చు తెలపడం జరిగింది. ప్రస్తుతం టన్ను ధర సుమారు 21000/- మద్దతు ధర ఉందని, ఈ ధరతో సరాసరి రైతుకు లక్ష యాభై వేల నుంచి రెండు లక్షల వరకు గిట్టుబాటు ఉంటుందని తెలుపడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి మొక్కకు 90% రాయితీతో 20/- రూపాయల చొప్పున ఎకరానికి 57 మొక్కలకు గాను 1140/- డిడి కట్టి పామాయిల్ సాగుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలపడం జరిగింది. డ్రిప్ పరికరాలకు పెద్ద రైతులకు 80% , చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీ కలదు . ఆయిల్ పామ్ 1993 చట్టం ప్రకారం ప్రతి గేలను రైతు నుంచి కొను గోలు బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. కావున అవకాశం ఉన్న ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేసి లాభాలు పొందాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె చంద్ర దీపక్, లోహియా కంపెనీ ప్రతినిధి ఎన్ .అనిల్, వ్యవసాయ విస్తరణ అధికారులు కారుణ్య కుమార్, కే శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలభివృద్ధే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయం

### - ఏఎంసి. డైరెక్టర్. మచ్చ రాజేశం

**సూర్య ఇల్లంతకుంట.**

పల్లెలు, గ్రామాలను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేయడా నికి ప్రజా పాలన సర్కార్ ధ్యేయంగా పెట్టుకోని అందు లో భాగంగానే సి సి రోడ్డు ల నిర్మాణం చేపట్టి oదని



ఇల్లంతకుంట ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎంసి డైరెక్టర్ మచ్చ రాజేశం అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా మానకొం డూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాలతో గ్రామంలో సి సి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.సిసి రోడ్డు నిర్మాణా నికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఓల్లాల వెంకటే శం, వనపర్తి రాములు, సత్యనారాయణ, అకెం కొమురయ్య,గ్రామస్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్

**సూర్యరాయికల్**

రాయికల్ మండలం లోని మైతాపూర్, ఇటిక్యాల గ్రామం లో ఆంగని వాడి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భ ంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడు తూ పిల్లల ఎదుగు దల1000 రోజులు



అనగా గర్భం దాల్చిన నుండి రెండు సంవత్సరాల లోపు పాప వరకి మొత్తం కలిపి 1000 రోజులు ఇందులో భాగంగా గర్భం దాల్చిన వెంటనే ఏఎన్ఎం దగ్గర నమోదు చేయించుకుని,అంగన్వాడీలో నమోదు చేయించు కోవాలనీ, గర్భం దాల్చిన మొదటి రోజు నుంచి డెలివరీ సమయం వరకు పది కిలోల నుండి 12 కిలోల బరువు పెరగాలనీ,12 గ్రాముల రక్తం ఉండాలనీ,ఎక్కువ మోతాదులో ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు ఐరన్ కు సంబంధించిన బెల్లం నువ్వులు పల్లీలు కొబ్బరిలో వచ్చే పాలు పోషకాహారం ంతో అందించా లన్నారు.పుట్టిన పిల్లనుండి ఐదు సంవత్సరాల పిల్లలకు ప్రతి నెల బరువు, పొడవు,జబ్బ చుట్టుకొలత తీసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకమైన గృహ సందర్శనల ద్వారా తల్లిపా ల ఆవశ్యకతపై అవగాహన,తగు సలహాలు సూచనలు తెలియ జేశారు. గర్భిణి, బాలింతలు, పిల్లలు,తల్లులు,ఆశ వర్కర్ అంగన్వాడీ టీచర్స్ పద్మలత, బంతి, శాంత, మమత,సుజాత,సుమలత, రమా దేవి,ఆయా వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొ న్నారు. ఎ ఐ సి సి, పి సి సి పిలుపు మేరకు బుదవారం



మండలంలోని సిరి కొండ లో జై బాపు జై భీం జై సంవిధాన్ పాదయాత్ర లో భాగంగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బిసి కులగణన చేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని అన్నారు. అలాగే 30 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సి వర్గీకరణ చేయడం జరిగిందని ఈ రెండు చారిత్రాత్మకమైన బిల్లు లో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి సి సి కార్యవర్గ సభ్యుడు అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్య నారాయణ, వెలిచాల సత్య నారాయణ, కల్లెడ గంగాధర్, గోపిడి ధనంజయ రెడ్డి,పిడుగు తిరుపతి రెడ్డి, ఎంజి రెడ్డి, ఆకుల సంతోష్,జవ్వాజి రవి, జవ్వాజి చౌదరి,క్యాతం సంజీవ రెడ్డి, మ్యదరవేని రాజు, దొమ్మాటి అర్జున్ గౌడ్,పాల నవీన్,దులూరి శ్రీధర్, రెహెన్, న్యావనంది శేఖర్, వర్ది నేని లింగా రావ్, గడ్డం స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ కేంద్రం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ విలీన గ్రామం అయిన పెద్దూర్ లో రబీ సీజన్ గాను పెద్దూర్ ధాన్యం సేకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి ప్రారంభిం



చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మెప్మా అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం సేకరణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూపా తిరుపతిరెడ్డిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభు త్వం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రంలోనే వడ్లను అమ్ముకోవాలని కోరారు.దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకే తమ వడ్లను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మునిసిపల్ కమిష నర్ సమ్మయ్య, మెప్మా రాజన్న సిరిసిల్ల అడ్మినిస్ట్రేటివ్ అధికారి మీర్జా ఫసహత్ అలీ బేగ్, చెన్నమనేని కమలాకర్, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు,రైతులతో పాటు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. అదనపు కలెక్టర్ డి.వేణు

**- ధాన్యం కొనుగోలు వివరాలను ఎప్పటికప్పుడు ఓపిఎంఎస్ లో నమోదు చేయాలి అదనపు కలెక్టర్ డి.వేణు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

యాసంగి మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్ యంత్రాలు,తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిపై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరా ప్రత్యేక దృష్టి సారించాలని,




చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్ల ను ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని, ఎట్టి పరిస్థితులలో కేటాయించని రైస్ మిల్లులకు ధాన్యం సరఫరా చేయరాదని అలా చేసిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ ఓపిఎంఎస్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. ఓపిఎంఎస్ ట్యాబ్ లను చెక్ చేసుకొని ఉంచుకోవాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన తర్వాత నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అన్నారు. సన్న రకం ధాన్యం బస్తాల ను ఎర్ర రంగు దారంతో, దొడ్డు రకం దాన్యం బస్తాలను పచ్చ రంగు దారంతో కొట్టాలని, సన్న రకం దాన్యం సంచలపై ఎరుపు రంగుతో ముద్రలు వేయాలని కలెక్టర్ తెలిపారు.సన్న రకం దాన్యం దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు హమావెల్లి బ్యాచ్ లను, వెయింగ్ కాంటాలను ఏర్పాటు చేసుకోవాలని, ధాన్యం రవాణా చేసేటప్పుడు కూడా సన్న రకం దొడ్డు రకం వేర్వేరు లారీలో పంపాలని అన్నారు. సన్న రకం ధాన్యం కొనుగోలులో ఏమైనా తేడాలు ఉంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి సెంటర్ ఇన్చార్జిలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు,

## రానున్నది బిఆర్ఎస్ పాలన

**- మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్**

**సూర్య పాలకుర్తి**



పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ నెల 27న వరంగల్ లో నిర్వహించ˘నున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని స్వయంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గోడపై వాల్ రైటింగ్ రాశారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్నది టిఆర్ఎస్ పాలన అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఆయన ఆరోపించారు. కెసిఆర్ హయాంలో రైతులు ఎంతో సంతోషంగా ఉండేవారని ఇప్పుడు ఆ సంతోషం ఆవిరి అయిపోయిందని అన్నారు. ఈనెల 27న వరంగల్లో జరిగే పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరగనున్నాయని వాటిని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు అంతా తరలి రావాలని ఆయన సూచించారు.

## ఉచిత కంటి పరీక్షలు చేసుకున్న వారికి బ్రెడ్ పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ వనం రామచంద్రరావు, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కన్వీనర్ బర్ల శ్రీనివాస్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటీనరీకాలని మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 103 మంది పాల్గొనగా అందులో డాక్టర్ ప్రభాకర్ మరియు డాక్టర్ శరణ్య యాదవ్ పరీక్షలు నిర్వహించిన అనంతరం 25 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని గుర్తించి వారిని ఉచిత రవాణా సౌకర్యం కల్పించి , అన్ని సౌకర్యాలు కల్పించి రేకుర్తి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగింది. బుధవారం ఆపరేషన్ పూర్తి చేసుకున్న అనంతరం తిరిగి వారి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారిని కలిసి ఆపరేషన్ జరిగిన విధానాన్ని తెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పి వారికి బ్రెడ్ ప్యాకెట్స్ అందివ్వడం జరిగింది. అనంతరం క్లబ్ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ధీటుగా కంటి ఆపరేషన్ రేకుర్తి హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పించి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది. ఆపరేషన్ చేయించుకున్న వారు మరి సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది, పేదవారికి సహాయం చేయడానికి ఏ చిన్న అవకాశం దొరికిన లయన్స్ క్లబ్ సద్వినియోగం చేసుకొని సహాయం చేయడంలో ముందుంటుందని తెలిపారు. మీ గ్రామంలో కూడా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే లయన్స్ క్లబ్ ను సంప్రదించాలని కోరారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ సిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, గుడిసెల సంతోష్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## విలా సాగర్ లోముందస్తు బడిబాట...

**సూర్య బోయినపల్లి..**




బోయినపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చేపట్టారు. ఈ సంద ర్భంగా గ్రామం లో బడి ఈడు పిల్లలు ఎంతమంది ఉన్నారని గుర్తించి వారి వారి ఇండల్లోకి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల జరిగే లాభాలు, విద్యార్థులకు ప్రభుత్వ నుంచి వచ్చే సదుపాయాలను గురించి పాఠశాల ఉపాధ్యాయ బృందం వివరించారు .ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత భోజన సౌకర్యంతో పాటు పాఠ్యపుస్తకాలను, దుస్తులను అందజేస్తుందని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయి శిఖరాలను అధిరోహించారని, ఇట్టి అవకాశాలను గ్రామస్తులు వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, ప్రైవేట్ పాఠశాలలను వెళ్లకుండా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాల వైపు మళ్లించి పాఠశాల అభివృద్ధికి దోహదపడాలని , ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన కొనసాగుతుందని, మంచి ప్రతిభగల ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేస్తున్నారని హెచ్ఎం శ్రీనివాస్ కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ ఎం మల్లేశం, శ్రీనివాస్, సురేందర్ రెడ్డి ,మధుసూదన్, మోహనకృష్ణ, పిడి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది...

**- చొప్పదండి ప్రకాష్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



బిజెపి పార్టీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ పిలుపునిచ్చారు.సిరిసిల్లలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జై బాబు..జై భీమ్..జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని కార్మిక వాడలైన 21,33వ వార్డులలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను చేపట్టారు.రెండు వార్డులలో పార్టీ జెండాను ఆయా వార్డు ఇన్చార్జిలు ఎగురవేశారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ కోసం వార్డులలో తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, వార్డు ఇంచార్జ్ వైద్య శివప్రసాద్ మాట్లాడుతూ ఏఐసీసీ పిలుపు మేరకు సిరిసిల్లలో రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కడానికి కుట్ర చేస్తుందని అన్నారు.కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి బిజెపి కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అవేజ్,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరు బాలరాజు,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,చేనేత జిల్లా అధ్యక్షుడు గోనే ఎల్లప్ప, భీమవరం శ్రీనివాస్,కల్లూరి చందన,వేముల రవి, రాజు,శ్రీకాంత్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేపల్లి లో హనుమత్ వైభవ్ ఉత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి హనుమాన్ దేవాలయంలో బుధ వారం హనుమత్ వైభవ్ ఉత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా హనుమాన్ దేవాలయంలో హనుమాన్ దీక్షాపరులు ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భగవాన్ కి అభిషేక కార్యక్రమం నిర్వహించారు. తీర్థ ప్రసాదాల అనంతరం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించి అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవ విగ్రహానికి అభిషేకం నిర్వహిస్తూ ప్రత్యేక పూజలతో పాటు నాగేపల్లి మణికంఠ భక్త మండలిచే భజన బృందాలతో భజన కార్యక్రమంతో పాటు అల్పాహారం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. హనుమాన్ వైభవ్ ఉత్సవం ప్రారంభ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కొండవెన ఓదెలు యాదవ్, మట్ట రాజు, ముప్పిడి శంకరయ్య, పెద్ద సంఖ్యలో హనుమాన్ దీక్షాపరులు పాల్గొన్నారు.

## గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు.

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఏప్రిల్ 23 లోపు గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి బుధవారం తెలిపారు.తెలంగాణలోని 35 గురుకుల జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ మీడియం ప్రవేశాల కొరకు తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ టి.జి.ఆర్.జె.సి సిఈటి 2025 నోటిఫికేషన్ విడుదల చేసిందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15 బాలుర, 20 బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు దరఖాస్తు తీసుకోవడానికి అర్హులని, ఏప్రిల్ 23 లోపు ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోవాలని, మే 10న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఎంపీసీ బైపిసి ఎమ్మెల్సీ గ్రూపులో కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలు పొందుతారని, ప్రవేశ పరీక్షల్లో మెరిట్ రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని, 1496 ఎంపీసీ, 1440 బైపిసి, 60 ఎంఈసి సీట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆదిలాబాద్ వరంగల్ ఖమ్మం, కరీంనగర్ నిజామాబాద్ నల్గొండ మహబూబ్నగర్ హైదరాబాద్ రంగారెడ్డి సంగారెడ్డి సిద్దిపేట మెదక్ జిల్లా కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారని , ఇతర వివరాలు కోసం 040 24734899 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు

## ఉత్సాహంగా ఎడ్ల బండ్ల పరుగు పందాలు..

**సూర్య జూలపల్లి**



మండలంలోని పెద్దాపుర్ లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీ నర్సయ్య బుధవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల బండ్ల పరుగు పందాలు ఉత్సాహంగా జరుగగా మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి,జగిత్యాల జిల్లాల నుండి 18 ఎడ్ల బండ్లు పోటీలో 1.5 కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. పోటీలో మొదటి బహుమతి డి.సాయి వెంకట్ కు పావుతులం బంగారం,రెండో బహుమతి నేరెళ్ల నరేష్ 10 తులాల వెండి,మూడో బహుమతి మాదాసు శంకరయ్య 5 తులాల వెండి గెలుచుకున్నారు. విజేతలకు నిర్వాహకులు,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,తొగరు శ్రీనివాస్,తాళ్లపల్లి మనోజ్ ,స్వామి,శంకర్,అనిల్ బహుమతులు అందజేశారు. పోటీలను తిలకించేందుకు గ్రామస్తులతో పాటు పలు జిల్లాల నుండి ప్రజలు హాజరు కాగా. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ బందోబస్తు నిర్వహించారు.

## ట్రాక్టర్ కింద డ్రైవర్ మృతి

**సూర్య కోనరావుపేట**

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి ట్రాక్టర్ డ్రైవర్ మృతిచెందిన సంఘటన రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .గ్రామానికి చెందిన మల్యాల దేవయ్య(48)స్థానికంగా డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం వరికోత మిషన్ కింద ట్రాక్టర్ తో వడ్ల ను కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నాడు. గ్రామంలోని ఓరైతు పొలం వద్ద మిషన్ వరి కోస్తుండగా దేవయ్య ట్రాక్టర్ ను ఆన్ లోనే ఉంచి కిందకు దిగాడు.ట్రాక్టర్ ఒక్కసారిగా ముందుకు పోతుండడంతో ట్రాక్టర్ ను ఆపే క్రమంలో కాలు జారి ట్రాక్టర్ టైర్ కింద పడ్డాడు. దీంతో దేవయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వాదాల పరిష్కారం కోసం ఫ్యామిలీ కౌన్సిలింగ్.. పున్నం చందర్

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రభుత్వ సాధారణ వైద్యశాలలోని మైండ్ కేర్ కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో నెహ్రూనగర్ లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నం చందర్ మనోవికాస సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతూ భార్యాభర్తల మధ్య వివాదాల పరిష్కారం కోసం మైండ్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్న చిన్న మనస్పర్థలే భార్యాభర్తల మధ్య వివాదాలకు కారణమని,ఒకరిపై ఒకరికి అపనమ్మకం మూలంగానే వివాదాలు పెద్దగా మారుతున్నాయని అన్నారు.తద్వారా నిత్యం కలహాల కాపురాలుగా, మనశ్శాంతి కరువై అనేక



దురలవాట్లకు నెలవుగా మారుతున్నాయని అన్నారు.సానుకూల దృక్పథంతో ఒకరినొకరు అర్థం చేసుకుంటే వివాదాలకు తావే ఉండదని,నేటి ఆధునిక యుగంలో అనేక ఆర్థిక,సామాజిక పరమైన ఒత్తిళ్ల మూలంగా వ్యక్తుల మధ్య అవగాహన రాహిత్యానికి కారణమై అన్యోన్యతలు, ప్రేమాను బంధాలకు దూరం చేస్తున్నాయని తెలిపారు.మనిషి తీవ్ర మానసిక ఒత్తిడిలో తప్పుడు నిర్ణయాలు తీసుకొని విడాకుల వరకు వెళుతున్నారని,నేడు మనుషుల్లో ఇగో సెంట్రిజం ఎక్కువై అనేక అపార్థాలకు కారణమవుతున్నదని అన్నారు.అహం వీడి ఒకరినొకరు అర్థం చేసుకొంటే ఎలాంటి మనస్పర్థలు రావని తెలిపారు.ప్రతిరోజూ మైండ్ కేర్ సెంటర్ ద్వారా కార్మికులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ సెంటర్ సిబ్బంది కొండ ఉమ,వేముల అన్నపూర్ణ,రాపెల్లి లత,బూర శ్రీమతి,కిమ్స్ కళాశాల విద్యార్థులు జి.పద్మ,జి. పూజిత, వి.సుస్మిత,నాగుల వందన, జె.అనుపమ, అంజనీ,డి.మానస,కార్మికులు పాల్గొన్నారు.

## చందుర్తి సింగిల్ విండోలో లెక్క తెలిన కోటి 63 లక్షలు.

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ పరపతి సంఘంలో అక్రమాలకు పాల్పడి సింగిల్ విండోస్ సీఈవో గంగారెడ్డి సస్పెండ్ అయిన విషయము తెలిసింది, అయితే దానిపై విచారణ చేపట్టిన రాజన్న సిరిసిల్ల జిల్లా సొసైటీ అధికారులు సీఈఓ గంగారెడ్డి రైతులకు, సంఘ సభ్యుల వాటా దనం, ఎరువులకు సంబంధించినవి మొత్తము కోటి మూడు లక్షల రూపాయలు సొసైటీ ఖాతాలో జమ చేయకుండా తమ సొంత అవసరాలకు వాడుకున్నాడని అలాగే గతంలో ఉన్న పాలకవర్గము ప్రస్తుతం ఉన్న పాలకవర్గము సీఈఓ గంగారెడ్డి లు సొసైటీలో ఎరువుల రికవరీ డబ్బులు ఇతరాత్ర సొసైటీ కి సంబంధించిన డబ్బులు మొత్తము 60 లక్షల రూపాయలు సొసైటీ కాతలో జమ చేయకుండా లెక్క తెలపకుండా ఉన్నదని విచార ణలో తేలిందని ప్రస్తుత సింగిల్ విండో ఇన్చార్జి సీఈవో శ్రీ వర్ధన్ పత్రికా ముఖంగా తెలిపారు. ఇట్టి రూపాయలను వెంటనే రికవరీ ద్వారా గాని లేదంటే సొంతంగా గాని సొసైటీలో జమ చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు, ఇంకా పూర్తి విచారణకు రెండు నెలల సమయం పడుతుందని అన్నారు, సహకార పరపతి వ్యవసాయ సంఘం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ అధికారి రాములు గంగారెడ్డి కి, పాలక వర్గాలకు నోటీసులు పంపినట్లు సీఈఓ శ్రీ వర్ధన్ తెలిపారు.

## హనుమంత వాహనంపై ఊరేగిన రాములోరు

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం సీతా సమేత రాముల వారిని మేళ తాళాలు, భాజా భజంత్రీలు, మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోత్సవాల మధ్య హనుమంత వాహన సేవ ను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రధాన మందిరం చుట్టూ ఊరేగించారు. ఈ మహత్తర సన్నివేశంలో పాల్గొనడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం శ్రీరామ నామస్మరణతో మారుమ్రోగింది. హనుమంత వాహన సేవలో సీతా సమేత శ్రీరామచంద్రమూర్తిని చూసిన భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కందుల సుధాకర్, ఆలయ అర్చకులు రామాచార్యులు, వంశీధరాచార్యులు, నవీన్ శర్మ, జూనియర్ అసిస్టెంట్లు, భక్తులు పాల్గొన్నారు.

## నేరెళ్ల బాధితులపై తప్పుడు ప్రసారాన్ని మానుకోవాలి...కోల హరీష్

**సూర్య సిరిసిల్ల టౌన్**



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని ఉంటే వెంటనే ఎస్సీ కమిషన్ రిపోర్టు ఇచ్చి,ఎస్పి విశ్వజిత్ కంపాటిని శిక్షించాలని నేరెళ్ల బాధితుడు కోల హరీష్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేరెళ్ల బాధితుడు కోల హరీష్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ,కేంద్ర హోమ్ సహాయ మంత్రి బండి సంజయ్ పై మండిపడ్డారు.నేరెళ్ల ఘటనపై ఎస్సీ కమిషన్ రిపోర్ట్ బయటపెట్టాలని బండి సంజయ్ ని అడిగిన పాపానికి తనపై బిజెపి దళిత మోర్చా నాయకుడు వంశీతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బండి సంజయ్ అనే వ్యక్తి నాకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదనీ,ఒకవేళ ఇచ్చినట్లు నిరూపిస్తే ఎలాంటి చర్చకైనా సిద్ధమని అన్నారు.కేటీఆర్ తనకు డబ్బులు,ఉద్యోగం,స్థలం ఇస్తానని చెప్పినప్పటికీ బండి సంజయ్ మాట మేరకు ఏమీ తీసుకోలేదని అన్నారు.బండి సంజయ్ ని నమ్ముకున్న తనకు ఎలాంటి న్యాయం చేయలేదని చివరికి ఎస్సీ కమిషన్ రిపోర్ట్ ఇవ్వాలని కోరితే ఇలా తప్పుడు ప్రచారం చేయించడం సరికాదన్నారు.బండి సంజయ్ ని నమ్ముకుని ఉన్నందున అతనికి ఎన్నికల్లో ప్రచారం నిర్వహించానని అయినా తాను ఏమి ఆశించలేదని హరీష్ అన్నారు.బండి సంజయ్ తన అనుచరులతో తప్పుడు ప్రచారం చేయించడం మానుకొని నేరెళ్ల బాధితులకు న్యాయం చేయాలని,చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ కమిషన్ రిపోర్ట్ బయటపెట్టి ఎస్పీ విశ్వజిత్ కంపాటిపై చర్యలు తీసుకోవాలని కోల హరిస్ డిమాండ్ చేశారు.

## తెలంగాణ భవన్ లో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకు ంది. హనుమాన్ మహా పూజ, దీక్షాదారులకు భిక్ష ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హాజరయ్యారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవనంలో బుధవారం రోజున హనుమాన్ మహా పూజ నిర్వహించారు. వేదమూర్తులైన బ్రాహ్మణ సమక్షంలో పంచామృత అభిషేకం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన హనుమాన్ దీక్ష దారుల భజనలతో తెలంగాణ భవనం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఓం శ్రీ రామ జయ జయ జయ రామ నామస్మరణలతో తెలంగాణ భవన ప్రాంగణం మార్మోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన హనుమాన్ భక్తులకు అన్నప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య,పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి,మాజీ జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ జిందం కళ,బోల్లి రామ్మోహన్, దార్ల సందీప్,ఆకుల చిన్న,మ్యాన రవి,కృష్ణారెడ్డి, కల్లూరి రాజు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి**

**సూర్య సిరిసిల్ల టౌన్**




ఏఐటీయూసీ అనుబంధ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ సమావేశాన్ని సిరిసిల్లలోని కార్మిక భవన్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి అంగన్వాడీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి, రాష్ట్రఅధ్యక్షురాలు సాయిాశ్వరి,జిల్లా గౌరవ అధ్యక్షులు టేకుమాల్ల సమ్మయ్య,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, అజ్జ.వేణు,అంగన్వాడీ అధ్యక్షులు ఎదురుగట్ల మమత లు పాల్గొన్నారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర%శీ%లో 7 జిల్లాలు మినహా రాజన్న సిరిసిల్ల జిల్లాకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాలేదని,సమ్మె వేతనాన్ని,మే సెలవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మిక హక్కుల సాధనలో ముందంజలో ఉన్నామని, గతంలో పిఆర్ సి 30%ఇచ్చే వారని,ప్రస్తుతం ఇవ్వడం లేదని అన్నారు.అంగన్వాడీలను 2వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాల జీవోను అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ 18 వేల రూపాయలను చెల్లించాలని కోరారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా 400 సంఘాలు ఉన్నాయని వారి హక్కులకోసం పోరాటాలు చేస్తున్నామని అన్నారు.అంగన్వాడీల హక్కులు నెరవేర్చక పోతే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామని వారు అన్నారు.ఈ సమావేశంలో వేములవాడ,సిరిసిల్ల ప్రాజెక్టు అంగన్వాడీ లు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో విషాదం..

## - బిడ్డకు ఊరేసి... తల్లి ఆత్మహత్య

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





పెద్ద పెల్లి పట్టణంలో బుధవారం రాత్రి తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బిడ్డకు ఉరివేసి తాను ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకుంది. పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న జూలపల్లి కి చెందిన లోక వేణుగోపాల్ రెడ్డి ఎల్ఐసి లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. రామడుగు మండలానికి చెందిన సాహితీ రెడ్డితో నాలుగు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు రితన్య రెడ్డి (3) ఉంది. బుధవారం రాత్రి కూతురు కి ఉరివేసి, తల్లి సాహితి కూడా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఆత్మహత్యకు గల కారణాలు, పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం.

**- బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి. కరివేద మహిపాల్ రెడ్డి.**

**సూర్య. ఇల్లంతకుంట.**

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రజా పాలన విఫలమై%శీ%దని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ సంస్థాపన దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అంత్యోదయ స్ఫూర్తితో ఏర్పాటు అయిందన్నారు. అటల్ బిహారి వాజ్ పెయ్ కోరుకున్న సుపరిపాలనను మోడీ నేతృత్వంలో నెరవేర్చుతున్నారని, దేశంలో చారిత్రాత్మకంగా మిగిలిన సమస్యలను అసాధ్యమైనవి అనుకున్న వాటిని సుసాధ్యం చేస్తూ గొప్పనైనా పరిపాలనను అందిస్తున్నారన్నారు. దేశ రక్షణ కోసం దేశ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.తెలంగాణలో ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చలేకపోవడం వల్లనే గత ప్రభుత్వాన్ని గద్దె దించినట్లు గుర్తు చేశారు.ఆ ధోరణి అవలంబిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అదే గతి పడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, మాజీ అధ్యక్షులు దేశెట్టి శ్రీనివాస్, నాగ సముద్రాల సంతోష్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకురాలు కొలనూరు ముత్తవ్వ,మామిడి హరీష్, చెప్యాల గంగాధర్, మండల నాయకులు తిప్పారపు శ్రావణ్, వజ్జాపల్లి శ్రీకాంత్, గుంటి మహేష్,అమ్ముల అశోక్, కట్కూరి తిరుపతి, చదవాల రవి, భూత్ అధ్యక్షులు పిల్లి గోపి, తుమ్మనపల్లి కమలాకర్, దూది సుధీర్,గడ్డం కొండల్ రెడ్డి,చదవాల శ్రీధర్, చక్రాల కార్తీక్, మారవేణి రాజు, శ్రీశైలం, రాచకొండ రాకేష్,చిమ్మనగొట్టి శ్రీనివాస్, క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్,గైని శ్రీనివాస్, దుద్దెడ రాజు,రమేష్, కార్యకర్తలు మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## సిలిండర్ల ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- కేంద్ర ప్రభుత్వ నిర్ణయన్ని ఖండించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్...**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కేంద్రంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ... వంట గ్యాస్ సిలిండర్ల ధరలను అమాంతం రూ.50 పెంచడాన్ని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా ఖండించింది. అలాగే పెట్రోల్, డీజిల్లపై ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని విధించడాన్ని కూడా నిరసించింది. సాధారణ, సబ్సిడీయేతర కేటగిరీలకు చెందిన రెండు రకాల సిలిండర్ల ధరను రూ.50 చొప్పున పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ప్రజలపై దాదాపు రూ.7వేల కోట్ల భారం పడుతోంది. పైగా, పెట్రోల్, డీజిల్లపై రూ.32వేల కోట్లు మేరకు ప్రత్యేక ఎక్సైజ్ సుంకాన్ని పెంచింది. ద్రవ్యోల్బణం కారణంగా ఇప్పటికే ప్రజల జీవితాలు భారంగా మారాయని, తాజాగా గ్యాస్ ధరల పెంపుతో ఇంకా తీవ్రమైన ప్రభావం పడనుందని విమర్శించిచారు. సమాఖ్య సూత్రాలను ఉల్లంఘించి, ప్రత్యేక ఎక్సైజ్ సుంకం పేరుతో అన్ని రకాల ఆదాయాలను తానే సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తోందని పేర్కొంది. ప్రభుత్వం తక్షణమే ఈ ధరలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజెల్లయ్య, నరేందర్ ,తదితరులు పాలొన్నరు.

# ముద్దసాని సేవలు మరువలేనివి

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి విశేష కృషి... - వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నాయకులు

**సూర్య, వీణవంక**

రాజకీయాలకు కొత్త ఒరవడి నేర్పి, ప్రజా జీవితంలో డైనమిక్ గా వెలుగొందిన మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ముద్దసాని ప్రియ శిష్యుడు గంగాడి తిరుపతి రెడ్డి కొనియాడారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకంటూ అర్ధరాత్రి వరకు సామాన్య ప్రజలతో మమేకమై వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేసిన అరుదైన ఘనత దామోదర్ రెడ్డి కే దక్కుతుందన్నారు. దామోదర్ రెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా వీణవంక బస్టాండ్ కూడా వద్ద వీణవంక మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులతో కలిసి గంగాడి ఘనంగా నివాళులు అర్పించారు. అప్పటి కమలాపూర్ నియోజకవర్గం, ఇప్పటి హుజురాబాద్ నుండి తెలుగుదేశం పార్టీ తరపున శాసన సభ్యుడిగా నాలుగుసార్లు వరుసగా గెలుపొంది దామోదర్ రెడ్డి చరిత్ర సృష్టించారని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు, టిడిపి వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావుల మంత్రివర్గంలో యువజన వ్యవహారాలు, పర్యాటక, రవాణా, సాంకేతిక శాఖల మంత్రిగా 3 సార్లు సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా



కూడా పని చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 1985 లో తొలిసారి టిడిపి నుండి పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి రామచంద్రారెడ్డిపై విజయం సాధించిన దామోదర్ రెడ్డి ఆ తర్వాత రాజకీయాలలో వెనుతిరిగి చూసుకోలేదని చెప్పారు. 1989, 1994, 1999 ఎన్నికలలో వరుస విజయాలు సాధించిన ఆయన 2004 ఎన్నికల్లో పరాజయం చవిచూసారని తెలిపారు. అయినప్పటికి ఆయన కాలం చెల్లే వరకు ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసే వారని అన్నారు. ఉమ్మడి జిల్లా మంత్రిగా జిల్లా అభివృద్ధికి, ముఖ్యంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. దామోదర్ రెడ్డి హయాంలో నియోజకవర్గ వ్యాప్తంగా కాకతీయ కాలువ పరిధిలోని ఉప కాలువలు, డిస్ట్రిబ్యూటర్ లకు లైనింగ్ నిర్మాణ పనులను చేయించి కాలువల వెంట ఉన్న ఆయకట్టు గ్రామాలకు మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలకు బిటి రోడ్లు, వాటర్ ట్యాంకులు నిర్మాణం చేయడం జరిగిందని, చివరి ఆయకట్టు రైతులకు నీళ్ళు అందే విధంగా దామోదర్ రెడ్డి కాలువల వెంట నిరంతర పర్యవేక్షణ చేసి రైతు భాంధవుడిగా పేరు తెచ్చుకున్నారని, అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి రైతులకు అందించిన విశేష సేవలు మరువలేనివి గంగాధర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఆయన గతంలో మే 12 న 2000 సంవత్సరంలో నా ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ముద్దసాని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాటు మానకొండూర్, శంకరపట్నం, వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్ మండలాల పరిధిలోని రైతులకు ఎంతో మేలు చేకూరిందని పోలాడి రామారావు తెలిపారు. అధికారంలో ఉన్న, ప్రతిపక్షంలో ఉన్నా ఉమ్మడి జిల్లా ప్రజలకు, రైతులకు, సామాన్యుల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేసిన దామోదర్ రెడ్డి లాంటి నాయకులు నేడు అరుదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, మాజీ ఎంపిటిసి నాగిడి సంజీవరెడ్డి, సమ్మిరెడ్డి, పోరెడ్డి తిరుపతి రెడ్డి, పర్లపల్లి స్వామి, మోరే స్వామి, బిక్షపతి, రామ్ రెడ్డి, కొన్ని ధర్మారెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆంజనేయ స్వామికి మాతృవియోగం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తిరునగరి ఆంజనేయస్వామి మాతృమూర్తి తిరునగరి శేషమ్మ (88) బుధవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సలు చేయించుకుంటుంది. కాగా బుధవారం కరీంనగర్ లో ఆమె మృతి చెందారు. ఆమెకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఒక కుమారుడు టి. రమేష్, కుమార్ రిటైర్డ్ టీచర్ కాగా, మరొక కుమారుడు టి. వెంకటేశ్వర స్వామి హాన్స్ ఇండియా కరీంనగర్ స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్నారు. ఆమె మృతి పట్ల సీనియర్ జర్నలిస్టులు కోరం సుధాకర్ రెడ్డి, ఆవునూరి సమ్మయ్య, గడ్డం రాజిరెడ్డి, సురేష్, బాబు, కిరణ్ కుమార్, రవీందర్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాయిత రాములు, కార్యదర్శి కామని రవీందర్, మక్సూద్, తిరుపతి, పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు.

## తేనె టీగల దాడిలో గాయపడిన విద్యుత్ ఉద్యోగులు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో బుధవారం ఉద్యోగులు విద్యుత్ లైనుకు అడ్డం ఉన్న చెట్ల కొమ్మలు కొడుతూ ఉండగా తేనెటీగలు దాడి చేయగా పలువురు విద్యుత్ ఉద్యోగులు గాయపడ్డారు. 132/33 కెవి తాడికల్ ఫీడర్ మీద తుమ్మనపల్లి గ్రామం వద్ద చెట్లు కొడుతుండగా అక్కడ ఉన్న తేనెటీగలు దాడి చేశాయి. ఈ దాడిలో ఫోరెమెన్ తాంద్ర పురుషోత్తం, ఎల్ఐ శ్రీనివాస్, ఎల్ఎం రుద్రారపు స్వామి, ఏఎల్ఎం కె. తిరుపతి, గట్టు బళ్ళు, షబ్బీర్, శాంతన్, జి. రమేష్ లు గాయపడ్డారు. వెంటనే వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి, ఎస్ఆర్ హాస్పిటల్ కు తరలించి చికిత్స చేయించారు. కాగా గాయపడ్డ వారిని హుజురాబాద్ డివిజన్ డిఈ లక్ష్మారెడ్డి, ఏడిఈ శ్రీనివాస్, టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్, రూరల్ ఏఈ పి. జనార్ధన్, పలుగురు ఉద్యోగులు పరామర్శించారు.

## ఘనంగా వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

**సూర్య, హుజురాబాద్ రూరల్**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో బుధవారం వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల 20వ వార్షికోత్సవ విబ్జియార్ - 25 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, వివిఎస్ఆర్ డిగ్రీ కళాశాల కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఏదైనా ఒక రంగంలో విశేషమైన ప్రతిభను కలిగి ఉండాలని అన్నారు. తమ డిగ్రీ కళాశాలలో విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమ కుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

## ఘనంగా ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలో స గాంధీ చౌరస్తా లో ఎన్ ఎస్ యు ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాని నిర్వహించారు సీనియర్ నాయకులు సాయిని రవి జెండా ఆవిష్కరించారు.. దివంగత ప్రధాని, ఉక్కు మహిళ, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఆనాడు ఇందిరా గాంధీ గ 1971 ఏప్రిల్ 9న విద్యార్థుల హక్కుల కోసం స్థాపించిన విద్యార్థి సంఘం నేటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు ఎన్ ఎస్ యు ఐ స్థాపించిన అప్పటి నుండి ఇప్పటి వరకు అను నిత్యం విద్యార్థుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడుతు ఉందని అన్నారు పేపర్ లీక్ విషయంలో, ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో, యూనివర్సిటీ సమస్యల పై, కళాశాలలు సమస్యల పై, స్కూల్ సమస్యల పై ఎల్ల వేళల పోరాడుతు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుషురామ్ , యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాకేష్, అజ్మత్ ,వెంకటేష్, సాయి చరణ్, శ్రీను, అలీ షరీఫ్,శ్రీనాథ్,విష్ణు, రితీష్ , వెంకటేష్ ,బాబు, శ్రీ హరీ , హరీష్, భారత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు

**సూర్య, హుజురాబాద్**




బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకొని హుజురాబాద్ ప్రాంతంలో వారం రోజులపాటు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభద్రత, రక్షణ విషయంలో రాజీ లేకుండా మనదేశ శక్తిసామర్థ్యాలను ప్రధానమంత్రి మోడీ ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. మహనీయుల స్ఫూర్తి తీసుకొని నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి సమాయత్తం చేస్తే కచ్చితంగా రానున్న హుజురాబాద్ మున్సిపల్ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పైల్ల వెంకటరెడ్డి, నాయకులు నల్ల సుమన్, కన్వీనర్ గంగిశెట్టి ప్రభాకర్, కో కన్వీనర్స్ అంకతి వాసు, పోతుల సంజీవ్, సీనియర్ నాయకులు కళ్లెపు రేణుక, గూడూరి రామిరెడ్డి, గూడూరి మల్లారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు యాంశాని శశిధర్, యాల సంజీవరెడ్డి, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, కొడిమ్యాల పవన్, భాస్కర్ యాదవ్, నగేష్, తాళ్లపల్లి దేవేంద్ర, మొలుగురి అపర్ణ, యాళ్ల లీల, మాటూరి స్వర్ణలత, గుడిపాటి కొండల్ రెడ్డి, బెజ్జంకి రాజేందర్, యాట రాజేష్, కుసుమ సమ్మయ్య, పల్లె వీరయ్య, గుల్ల అనిల్, అరుణ్, గుండేటి భార్గవ్, క్యాశ వెంకటేష్, గరిగే శివ కృష్ణ, చతర్ సింగ్, తాళ్లపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా హుజురాబాద్ పట్టణం, మండలంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో, మండలంలోని రంగాపూర్ లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు యాత్ర నిర్వహించి రాజ్యాంగ పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వివరించారు. వారం రోజులుగా హుజురాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో పట్టణంలోని పలు వార్డుల్లో యాత్రలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్ వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని గణేష్ నగర్ అంగన్ వాడి కేంద్రంలో బుధవారం అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ మధుకర్, డాక్టర్ జరీనాలు మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలని, ఐరన్ మాత్రలు తీసుకోవాలని అన్నారు. హుజురాబాద్ సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలని తప్పకుండా అంగన్ వాడి కేంద్రాలలో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్రంలో ప్రీ స్కూల్ మేళ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, భారత ప్రభాకర్, అంగన్ వాడి టీచర్ జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పండుగలు

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా పండుగలు నిలుస్తాయని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధర మండలం ఇస్లాంపూర్ లో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఉప్పరమల్యాల లో నిర్వహించిన పోచమ్మ బోనాలలో ఎమ్మెల్యే పాల్గొని బోనమెత్తి గ్రామస్తులతో కలిసి పోచమ్మ ఆలయానికి తరలి వెళ్లారు.పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,ముద్దం జమున నగేష్ ,వంగ శ్రీధర్ గౌడ్, దోమకొండ మహేష్,కర్ర బాపు రెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీకొండ మధు, పెంచాల చందు, ముచ్చె శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగా పరిరక్షణ అందరి బాధ్యత...

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు

**సూర్య, ఎలిగేడు**

రాజ్యాంగ పరి రక్షణ మన అందరి బాధ్యతగా భావించి సంరక్షించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు అన్నారు. బుధవారం మండలం లోని ర్యాకల్ దేవుపల్లి నుండి రాములపల్లి వరకు జై బాపు, జై భీమ్ జై సంవిదాన్ అనే నినాదంతో రాజ్యాంగ పరిరక్షణ పాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ముప్పు తెచ్చేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుంద న్నారు. బీజేపీ పాలనలో నరేంద్ర మోడీ ప్రభు త్వం రాజ్యాంగ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ అహంకారపూరితంగా వ్యవహరిస్తుందని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కాపాడుతుందని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అధిక



నిధులను వెచ్చిస్తూ తెలంగాణ పట్ల వివక్షత చూపుతోందని దియ్యు బట్టారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను బిజెపికి కట్టబెడితే తెలంగాణ బిజెపి నాయకులు ఎందుకు నిధులు తీసుకురావడం లేదు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రపంచంలో చమురు ధరలు తగ్గుతుంటే దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచుతూ ఉదన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని చేపట్టి పేదలకు అండగా నిలిస్తే బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలకు వేతనాలను పెంచకుండా న్యాయం చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఒక్కొక్క పథకాన్ని అమలు చేస్తూ ప్రజలకు మేలు చేసే విధంగా ముందుకు సాగుతుందని తెలిపా రు. రైతు రుణమాఫీ,బోనస్, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, గ్యాస్ సబ్సిడీ అంది స్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, పాలేపు పూర్ణ సుధాకర్ రావు, దుగ్యాల సంతోష్ రావు, మేడ్డపల్లి అంజయ్య,పొట్యాల రమేష్, వెంకట్ రెడ్డి, పిటర్,అర్నపల్లి వెంకటేశ్వర్ రావు, కొండా తిరుపతి గౌడ్, వెంకటేశ్వర రావు, కోరుకంటి వెంకటేశ్వర్ రావు, తాటిపల్లి రమేష్ బాబు, బాలసాని పర్వరాం గౌడ్, పెద్దపల్లి దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకై ఆవిర్భవించిన పార్టీ బీజేపీ

- పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో భారతీయ జన తా పార్టీ ఆవిర్భావ అభియాన్ కార్యక్రమంలో భాగంగా భీమేశ్వర గార్డెన్ లో బుధవారం పార్టీ క్రియాశీలక సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గరిపెల్లి ప్రభాకర్ హాజరై పార్టీ సిద్ధాంతాలు, పార్టీ ఆవిర్భావ ఆవశ్యకత, పార్టీ కార్యకర్తలు 45 సంవత్సరాల కాలంలో ఎదురుకున్న ఒడిదుడుకులు, పార్టీ అంచెలంచెలుగా ఎదిగిన విధానం, పార్టీ నిర్మాణం, వాజపేయి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, చారిత్రాత్మక విజయాలు లాంటి పలు విషయాలను కార్యకర్తలతో పంచు కున్నారు. పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతు బీజేపీ పార్టీ దేశ రక్షణకై అవతరించిన ఏకైక భారత దేశ పార్టీ అని బీజేపీ ఫర్ వికసిత భారత్ అనీ కొనియాడారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం నిస్వార్థ సేవలు అందించే కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భార తీయ జనతా పార్టీ అని చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్య కులు అన్నం నర్సయ్య కట్కం శ్రీను, వైభవ్ బాలరాజు, కోల కృష్ణస్వామి, పిన్నింటి హన్మండ్లు, గుడిసె మనోజ్, వాసం మల్లేశం, బిల్లా కృష్ణ, శంకర్, నామాల శేఖర్ సగ్గు రాహుల్, నాంపల్లి లక్ష్మణ్, పట్టణ క్రియాశీలక సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ సిబ్బంది ఉదారత

- రూ.1.58 లక్షల నగదు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా సెక్యూరిటీ గార్డు చంద రాంలక్ష్మణ్ ఇటీవల మృతి చెంద గా తోటి సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేట్ సిబ్బంది ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక సహాయం కోసం రూ.1.58 లక్షల జమ చేశారు. ఏరియా సెక్యూ రిటీ ఆఫీసర్ షబిరుద్దిన్, సీనియర్ ఇన్స్పెక్టర్ పోగుల స్వామి చేతుల మీదు గా మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండ లం కలవచర్ల గ్రామంలో ఈ నెల 11వ తేదీన నిర్వహిం చే పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమును విజయవంతం చేయాలనీ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి 13వ తేది వరకు జరిగే పోచమ్మ కొలుపు కార్యక్రమంలో భాగంగా బుధవారం పోచమ్మ తల్లి విగ్రహాలను గ్రామ పెద్దలు అందరూ కలిసి కలవచర్ల గ్రామానికి తీసుకు రావడం జరిగింది. అనంతరం గ్రామంలోని వాడవాడల్లో ఊరేగింపుగా తీసుకువెళ్ళగా మహిళలు మంగళారతులతో స్వాగతం పలుకుతూ జలాభి షేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన బాలసాని జంపయ్య (46) గీతా కార్మికుడు బుధవారం తాటి చెట్టు పై నుండి కిందపడి తలకు కాళ్లు చేతులకు తీవ్ర గాయా లయ్యాయి. తీవ్ర గాయాల పాలై అస్వస్థకు గురి అయిన బాలసాని జంపా యను ముత్తారం కల్లు గీత పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు తీగల శ్రీని వాస్ ఇతర సభ్యులు కలిసి హుటాహుటిన పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా ఎన్ఎస్‌యు ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, మంథని**



ఎన్ఎస్‌యుఐ మంథని పట్టణ శాఖ అధ్యక్షులు జంజర్ల శైలందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం మంథనిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, ఆర్టిఏ మెంబెర్ మంథని సురేష్, మాజీ ఐఎన్టియుసి జాతీయ నాయకులు పేరవేనా లింగ య్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, మాజీఎంపీటీసీ ప్రభాకర్ రెడ్డి, దొరగార్ల శ్రీనివాస్, పెరుగు తేజ పటేల్, రొడ్డ రాజేశ్వర్ రావు, రాజమల్లు, మంథని శ్రీనివాస్ రాధారపు నితీష్,నల్ల రాజశేఖర్,శీలం ఈశ్వర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ. సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పంచిక దేవేందర్ యాదవ్. నాయకులు,నాంపల్లి సతీష్, జంజర్ల రాకేష్,పోరండ్ల రంజిత్, ఫైహిమ్, నాగుల రాజయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చేతులమీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని బాలనగర్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి, మల్లారం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ లి ద్వార వేములవాడ ప్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్‌తో, జిల్లా పౌరసరాలాశాఖ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

# ఆర్జీ-3 లో కూలర్లు బిగింపులో తాతపర్యం ఎందుకు?

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3, ఏపిఏ డివిజన్ లలో వివిధ కార్యాలయాలలో కూలర్ల బిగింపు పై తాత్సర్యం జరుగుతుంది. వేసవి కాలం ప్రారంభం అయి నెల గడిచిపోయిన కూడా ఈ డివిజన్ లలోని పలు కార్యాలయాల్లో కూలర్లు బిగించలేదు. రెండు సంవత్సరాలకు గాను టెండర్లు పిలువగా ఒక సంవత్సరం పూర్తి అయింది. రెండో సంవత్సరం ప్రారంభం అయిన సదరు కాంట్రాక్టర్ ఇంకా కూలర్లు బిగించలేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. సుమారు 220 కూలర్లు బిగించాల్సి ఉండగా సగం కి పైగా బిగించలేదని తెలిసింది. వేసవితాపం పెరగడంతో ఆయా కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది సరిగ్గా పనిచేయలేకపోతున్నా రు. ఈ విషయంపై అధికార ప్రతినిధి బి.సుదర్శనం వివరణ కోరగా కాంట్రాక్టర్ ను పిలిపించి మందలించామని తెలిపారు. త్వరితగతిన కూలర్లు బిగించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఎనగల్‌లో సిసిరోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, చందుర్తి**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో 5 లక్షల నిధులతో బుధవారం సిసి రోడ్డు నిర్మాణానికి చందుర్తి బీజేపీ మండల అధ్యక్షులుమొకిలే విజేందర్,గ్రామ బీజేపీ నాయకులు,గ్రామస్తుల ఆధ్వర్యం లో భూమి పూజ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, విచ్చేసి రోడ్ పనులు ప్రారంభించడం జరిగింది ఈ పనులకు సహకరించిన వేములవాడనియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండలం సనుగుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయు లుగా సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మర్రిపల్లి సౌజన్య ఆరపల్లి సునీత లకావత్ రవి విశ్వనాతచారిలను పాఠశాల ప్రధానోపాధ్యా యులు ముఖేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగినది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాల విలువైనదని చిన్న పిల్లాడిలా పాఠశాలకు వచ్చి చదివి ఉపాధ్యాయ వృత్తి పొంది తన జీవితాంతం పాఠశాలలోనే జీవితాన్ని గడిపేది ఒక్క ఉపాధ్యాయుడేనని అన్నారు.తన సేవా జీవితకాలం అంతా విద్యార్థుల విలువైన జీవితాలుగా మెరుగు పరచడానికే తను కృషి చేస్తాడని విద్యార్థులు ఉన్నత స్థానాలకు వెళ్లినపుడు ఆ లక్ష్యాన్ని చేరుకున్నట్లుగా ఉపాధ్యాయుడు ఆనందాన్ని పొందుతాడని మట్టిలోని మానిక్యాలు వెలికి తీసినట్లు పిల్లల్లో గల ప్రతిభను వెలికి తీసి వారి జ్ఞానాన్ని ప్రపంచానికి అందిస్తారని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, న్యాతరి నాగమణి, చింతల హరిప్రియ, నవ్య, మాదవి, రేగొండ సత్యనారాయణ, ఎర్ర కిషన్, సురేష్, శ్రీలత, రజిత, రమేష్, ఉమ, సురేష్ పాల్గొన్నారు.

# సూర్య ప్రభ వాహనంపై సీతారామస్వామి..

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మో త్సవాలలో భాగంగా నాల్గవ రోజు బుధవారం శ్రీ సీతారామస్వామి సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సీతారామ స్వామి సూర్యప్రభ వాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులతో స్వాగతం పలికారు.

# బిజేపీ పార్టీ క్రియాశీల సభ్యుల సమావేశం

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పట్టణం బిజెపి జిల్లా కార్యాలయంలో పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యం లో బీజేపీ పార్టీ ఆవిర్భావ అభియాన్ దినోత్స వాన్ని పునర్కరించుకొని క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరైనారు. సమావేశంలో రాష్ట్ర పార్టీ పంపించినా ప్రతులను మాజీ మేయర్ సునీల్ రావు ఎన్నికల పరంగా సంస్థగతంగా పార్టీ అభివృద్ధి అలాగే భారత రాజకీయాల్లో బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధి విధానాలను చదివి వినిపించారు. అలాగే పార్టీ సాధించిన విజయాలను గుర్తు చేస్తూ కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పని చేస్తూ బిజెపి పార్టీకి విజయాలను అందించాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను ఎప్పటికప్పటికీ ఎండగట్టాలని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన అన్ని వర్గాల వారు ఇబ్బంది పడుతున్నారని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వా సాన్ని కోల్పోయిందని రాష్ట్రంలో బిజెపి పార్టీకి ప్రజల అభిమానం పెరుగుతుందని అన్నారు. కార్పొరేషన్ లో బిజెపి పార్టీ మోడీ గారి పరిపాల పట్ల నమ్మకం ఏర్పడిందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి సన్న బియ్యం మేమే ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటు ప్రధానమంత్రి మోడీ ఒక్కరికి ఐదు కిలోల ఉచిత రేషన్ బియ్యాన్ని అందిస్తున్నారని కాంగ్రెస్ కేవలము ఒక కిలో బియ్యాన్ని ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం మూర్ఖత్వం అని అన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు మోడీ గారు ఇస్తున్న పథకాలను బస్తీలలో రచ్చబండలు ఏర్పాటు చేసి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని అన్నారు. అలాగే మూడవ ప్రతులను అభియాన్ కో కన్వీనర్ శనగొండ వాసు చదివి వినిపించారు. మూడవ ప్రతులు గత పది సంవత్సరాలలో మోడీ చేసిన పరిపాలన గురించి అభియాన్ కో కన్వీనర్ షానగొండ వాసు చదివి వినిపించారు. ఇట్టి కార్యక్రమంలో అభియాన్ కన్వీనర్ ఎం ప్రకాష్ మాజీ పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ జిల్లా ఎన్నికల కన్వీనర్ బండ రమణారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ పర్వతం మల్లేశం మామిడి రమేష్ బందారు శ్రీనివాస్, వంగల రవి జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి గోదారి నరేష్ బూత్ అధ్యక్షులు వినీత్ విష్ణు ప్రసాద్ రావు పొలాజు ప్రకాష్ బండ రాకేష్ రమేష్ రవిచంద్ర దయ్యాల మల్లేశం శ్రీకాంత్ ఎర్రోళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడేది బిజెపి పార్టీనే...

సూర్య జమ్మికుంట



బిజెపి పార్టీ స్థాపించి 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ప్రతి బూత్ స్థాయి లో బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు బిజెపి జెండా ఎగురవేసి, బిజెపి జెండాలతో వాడ వాడా లో ర్యాలీ నిర్వహించాలని బిజెపి పట్టణ అధ్యక్షు డు కొలకాని రాజు పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ఈ నలభై ఐదు సంవత్సరాల కాలంలో పార్టీ దేశానికి చేసిన సేవలను, కొనియాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడే ది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని అన్నారు. అంబేద్కర్ కాంగ్రెస్ పాలనలో ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థిని రంగంలోకి దింపి ఆయనను పార్లమెంటులో అడుగు పెట్ట కుండా అడ్డుకుందని విమర్శించారు. కాంగ్రెస్ అరవై సంవత్సరాల పాలనలో కనీసం అంబేద్కర్ కి భారత రత్న అవార్డు కూడా ఇవ్వలేదని ఇప్పు డు ఆ ఫోటో పట్టుకొని రాజకీయం చేస్తుందని ఇది ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు ద్వారా కాశ్మీర్ లో ఉగ్రవాద దాడుల లేకుండా ప్రశాంతంగా ఉందని, పర్యాటక కేంద్ర కంగా ఈ నాలుగు సంవత్సరాలలో ఊహించని విధంగా అభివృద్ధి చెందిందని, త్రిపుల్ తలాక్ తొలగించి ముస్లిం మహిళలకు అండగా నిలిచిం దని తెలిపారు. బిజెపి పార్టీతోనే దేశంలో అభివృద్ధి సంక్షేమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె కృష్ణ మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, రాజేష్ ఠాకూర్, కొరె రవిందర్, మోతె స్వామి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, కొమ్ము అశోక్, రాచపల్లి ప్రశాంత్, వేముల జగన్, శ్రీవర్ది ప్రవీణ్, అఖిల్, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కేస స్వరూప, కనుమల్ల లక్ష్మి, భాగ్య, రాకేష్ ఠాకూర్, బూరుగుపల్లి రాము, యాంసాని సమ్మయ్య, ఎర్ర వెంకటేష్ పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము

## - టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్

సూర్య కరీంనగర్ ప్రతినిధి



వక్ఫ్ సవరణ బిల్లు 2024 వక్ఫ్ సంస్థను బలహీనపరిచే ప్రయత్నం, ఇది వక్ఫ్ ఆస్తుల నియంత్రణ, పరిపాలన, నిర్వహణలో అనవసర జోక్యాన్ని అనుమతిస్తున్నట్లుగా ఉంది. ప్రతిపాది త సవరణలు జిల్లా కలెక్టర్లకు అధిక అధికారాల ను మంజూరు చేస్తాయి, ఇది పక్షపాత నిర్ణయా లకు దారితీసే అవకాశం ఉంది. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీస్తుంది. కావున వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ అన్నారు. టిపిసిసి మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ సైఫ్ ఉల్లా ఖాలీద్ ఈ నెల 13న హైదరా బాద్ ట్యాంక్ బండ్ పై కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బిల్లుకు నిరసనగా చేపట్టనున్న మిలియన్ మార్చ్‌కు సంబంధించి కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్‌గా నియమితులైనారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వారు కరీంనగర్ రాజన్న సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులతో పాటు పలువురు మైనారిటీ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్‌కి వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సమా వేశంలో నాయకులు పెద్దపల్లి కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. అక్బర్ అలీ, సిరిసిల్ల కాంగ్రె స్ మైనారిటీ అధ్యక్షులు ఎస్. కె. సాహెబ్, జిల్లా ఉపాధ్యక్షులు నెహాల్ అహ్మద్, ఎండి ఖాద్రి, నాయకులు ఖాజా ఖాన్, ఎండి కలిముద్దీన్, సయ్యద్ కరీం, ఎండి ఫెరోజ్, జమాలుద్దీన్, ఏకార్ అహ్మద్ ఖాన్, జహంగీర్, రఫీక్, హనీఫ్ షబానా మహమ్మద్ ఆరిఫ్ ఖాన్ షాకీర్ బషీర్ అల్తాఫ్ అహ్మద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ రజతోత్సవ సభకు

# కుంభమేళలా తలపించేలా తరలి వెళ్లాలి

సూర్య గంగాధర



బిఆర్ఎస్ పార్టీ ఈ నెల 27న తలపెట్టిన రజతో త్సవసభకు కుంభమేళా తలపించేలా నియోజకవ ర్గం నుండి తరలి వెళ్లాలని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు అన్నారు. గంగాధర మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో చొప్పదండి నియోజకవర్గం సన్నాహక సమావేశ నిర్వహించి మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అంటే ప్రజల కోసం పుట్టిన పార్టీ అని అన్నారు. నతెలంగాణ ఉద్యమం మొదలైన నాటి నుండి తెలంగాణ వచ్చేదాకా పోరాటం చేసి తెలంగాణ తెచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ప్రజలు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టారన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ నెల 27న తలపెట్టిన బిఆర్ఎస్ రజితో త్సవంలో ప్రతి నాయకుడు, కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నియో జకవర్గం నుండి పదివేల మందిని తరలించే లక్ష్యంగా పెట్టుకున్నామన్నా రు. అన్ని మండలాల నుండి వినూత్నంగా తరలి వెళ్లాలన్నారు. నియోజక వర్గంలో ప్రతి కార్యకర్తలు కాపాడుకుంటామని గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకుంటామని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమానికి సంబంధించిన పథకాలను బిఆర్ఎస్ పార్టీ అధికారానికి ముందే కేసీఆర్ గుర్తించారన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల మాజీ జెడ్పిటిసిలు మాజీ ఎంపీపీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఘనంగా ఎన్ఎస్‌యుఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- డిసిసి కార్యాలయంలో జండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కాంగ్రెస్ పార్టీ అను బంధ విద్యా ర్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూని యన్ ఆఫ్ ఇండియా(ఎన్ఎస్యుఐ)54వ ఆవిర్భావ దినోత్సవాన్ని పుర స్కరించుకుని బుధవారం డిసిసి కార్యాలయంలో సుడా చైర్మన్,నగర కాంగ్రె స్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎన్ఎస్యుఐ జండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎన్ఎస్యుఐ జిల్లా నాయకుడు బసవేని తేజస్ మరియు ఎన్ఎస్యుఐ రాష్ట్ర నాయకుడు తాళ్ల సుమంత్ ఆధ్వర్యంలో జరిగినవి. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేం దర్ రెడ్డి మాట్లాడుతూ 1971 లో మాజీ ప్రధాని ఉక్కుమహిళ ఇందిరా గాంధీ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం ఎన్ఎస్యుఐ ని స్థాపించారని యాభై అయిదు సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ఒక శక్తిగా ఎన్ఎ స్యుఐ ఎదిగిందని ఎన్ఎస్యుఐ నుండి రాష్ట్ర,దేశ రాజకీయాల్లో గొప్ప నాయ కులుగా ఎదిగారని నరేందర్ రెడ్డి అన్నారు. మొదట నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుండి ఎన్ఎ స్యుఐ నాయకులు కార్యకర్తలతో కలిసి బైక్ ర్యాలీతో డిసిసి ఆఫీస్‌కు చేరు కుని జండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పెద్దపల్లి జిల్లాల మైనారిటీ సెల్ అధ్య క్షులు ఎండితాజ్, అక్బర్ అలీ ఎన్ఎస్యుఐ నాయకులు సాయి,కోరేపు వెంకటేష్, అజయ్,విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ జ్యోతినగర్‌లోని సన్న బియ్యం లబ్దిదారులు బోనాల భారతి శంకర్ ఇంట్లో సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల లబ్దిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని స్వయంగా ఫోన్ చేసి మాఇంటికి భోజనానికి రావాలని నన్ను ఆహ్వానించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కటౌట్ ఏర్పాటు చేసుకొని కటౌ ట్ ముందు కూర్చోబెట్టి నాకు భోజనం పెట్టారని నరేందర్ రెడ్డి తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం తినలేక ఇబ్బందులు పడ్డామని దళారులు మా ఇండ్ల చుట్టూ దొడ్డు బియ్యం కొంటామని తిరిగేవారని, ఇప్పుడు ఆబాధ తప్పిందని అన్నారని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నార ని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైఖ్య అధ్యక్షు రాలు పెద్దిగారి పద్మ తిరుపతి,పుల్లల దేవేంద్ర,శోభారాణి,గడ్డల కోమలత, దయ్యాల మమత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పట్టణ కమిటీలను బలోపేతం చేయాలి

- బీజేపీ జిల్లా నాయకులు వాసాల రమేష్

సూర్య చొప్పదండి



భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బిజెపి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యం లో క్రియశీల సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులతో స్థాపన దివాస్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా నాయకులు వాసాల రమేష్ పాల్గొని మాట్లడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థాపన దివాస్ కార్యక్రమాలు ఈనెల 6 నుంచి 12 వరకు ప్రతి వార్డులో జరగనున్నాయని, ప్రతి బూత్ వార్డు కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే పట్టణ కమిటీ లు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి ార్యదర్శి గుర్రం సమరసింహా రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, వడ్లూరి సుధాకర్, చల్ల అనుష్, స్వర్గం కళ్యాణ్, గంగారాం, అర్ధవెల్లి శ్రీను,సంతోష్, ఆదిత్య, చందు,ప్రశాంత్, మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**సూర్య - మానకొండూర్ :**

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత అని కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ద్యావ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జైబాపు, జైభీం, జైసంవిధాన్ నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు ఖాదరగూడెం నుంచి ఈదుల్లగట్టెపల్లి వరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కలిసి ఆయన పాద యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రధాన వీధుల గుండా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, భారత రాజ్యాంగం పుస్తకాన్ని చేతబట్టి ప్రజలకు వివరిస్తూ పార్టీ జెండాలను ఆవిష్కరించుకుంటూ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు



ద్యావ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రిజర్వేషన్లకు ముప్పు వాటిల్లే విధంగా ఉన్నాయన్నారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించి పబ్బం గడుపుకోవడమే బీజేపీ విధానమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉపాధిహామీ పథకాన్ని తీసుకువచ్చి ఎంతోమంది పేదల కడుపులు నింపుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మర్రి ఓదెలు, రామిడి తిరుమల్ రెడ్డి , ఖాదరగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు అంకుష్, ఈదుల్ల గట్టెపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చెలికాని సదానందం, మీస సత్యనారాయణ, రామినేని రమణ, కనకం అశోక్, కొండ్ర సురేష్, సాయిరి దేవయ్య, కానుగంటి మల్లికార్జున్, మండల బక్క రెడ్డి నాగిశెట్టి, రాజయ్య, గాలి స్వరూప కొమరయ్య, చంటి చంద్రయ్య, ఆకునూరు మల్లయ్య, జిల్లెల్ల చంద్రయ్య, సంఘం మల్లయ్య. తాళ్ల లక్ష్మయ్య. అష్ట శ్రీనివాస్, బెడద ప్రభాకర్, తదితరులు ఉన్నారు .

## రేవెల్లెలో కాంగ్రెస్ జై బాపు జై బీమ్ జై సంవిధాన్

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని రేవెల్లి గ్రామంలో బుధవారం "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " పాదయాత్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇప్పుడు రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న దాడిని ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహిస్తున్నరన్నారు. రాబోవు రోజుల్లో బిజెపి పార్టీని గద్దె దించాలని లేకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలు వారం రోజులు నిర్వహించాలి

**సూర్య, వీణవంక**



బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు పాల్గొని మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా వారం రోజుల పాటు సేవ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని అన్నారు. దేశభద్రత, రక్షణ విషయంలో రాజీ లేకుండా శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ దేశం కోసం, సమాజం కోసం 18 గంటలు నిర్విరామంగా కష్టపడుతూ దేశాన్ని ఉన్నత మైన స్థితికి తీసుకురావడానికి సాయ శక్తుల కష్టపడుతున్నారని తెలియజేశారు. అదే విధంగా మహనీయుల స్ఫూర్తి తీసుకొని నాయకులు, కార్యకర్తలందరూ కష్టపడి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లి సమాయత్తం చేస్తే కచ్చితంగా రానున్న వీణవంక గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాషాయ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, మాజీ మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, వినోద్, మాదుగురి సమ్మిరెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్, బొంగిని సదానందం, మహకాళి శ్రీనివాస్, రాజు, దేవాల్ రెడ్డి, రమణ రెడ్డి, అనిల్, గోపి, సదానందం, వీరాస్వామి, ఉడుత కుమార్, కారె నాని, కొండల్ రెడ్డి, స్వామి, తిరుమల్, రాజిరెడ్డి, మంతెన శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షుడు తండ్రి ప్రథమ వర్థంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల యాదవ సంఘం అధ్యక్షుడు, సెంటినరీ కాలనీ వాణి సెకండరీ పాఠశాల పిఈటి బుద్దుల తిరుపతి యాదవ్, సింగరేణి ఉద్యోగి పరశురాములు యాదవ్, లెక్చరర్ బుద్దుల రవి యాదవ్ తండ్రి ఐలయ్య ప్రథమ వర్ధంతి జూలపల్లి గ్రామంలో నిర్వహించారు. పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సూదుల ఐలయ్య, పివిరావు, తన్నీరు ప్రదీప్, వినోద్ నాయక్, లైన్ మెన్ కలవేన ఓదెలు, పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం....మరొకరికి జీవితాన్నిద్దాం

**- జిఎం దేవేందర్**



**సూర్య, సెంటినరీ కాలనీ**

రక్తదానం చేద్దాం....మరొకరికి జీవితాన్నిద్దాం అని మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలోని స్థానిక సింగరేణి వృత్తి శిక్షణ కేంద్రంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ దేవేందర్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. జిఎం దేవేందర్ మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా నూతనంగా ఉద్యోగం పొందిన కార్మికులు, వివిధ గనుల డిపార్ట్మెంట్ నుంచి అధిక సంఖ్యలో కార్మికుల వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారని అన్నారు. రక్తదాన శిబిరం 40వ రక్తదాన శిబిరం అని అన్నారు. ఇప్పటివరకు మందమర్రి ఏరియా నుంచి 2856 యూనిట్లను మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా వృత్తి శిక్షణ కేంద్రం మేనేజర్ గుండేటి శంకర్ ని ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. మందమర్రి ఏరియా తరపున ఎల్లప్పుడూ తల సేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదాన శిబిరాల నిర్వహించి వారికి అండగా ఉంటామని అన్నారు. అనంతరం రక్తదాతలకు ప్రశంసా పత్రాలను ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, ఏఐటియుసి మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, వృత్తి శిక్షణ మేనేజర్ శంకర్, ట్రైనింగ్ అధికారి అశోక్ కుమార్, హెడ్ ఓవర్ మెన్లు రాజేశం, రఘువరన్, గురుమూర్తి, పి.హెచ్.సి వైద్యులు రమేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోచమ్మకుంటలో శ్రీరామ నవమి రోజున ప్రారంభించిన రామన్న క్రికెట్ టోర్నమెంట్ మంగళవారంతో ముగిసాయి. మూడు రోజుల పాటు ఉత్కంఠ భరితంగా క్రికెట్ టోర్నమెంట్ కొనసాగింది. టోర్నమెంట్లో 10 జట్లు పొల్గొనగా కమాన్పూర్, జూలపల్లి గ్రామాలకు చెందిన జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్లో కమాన్పూర్ జట్టు విజేతగా నిలవగా జూలపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ మ్యాచ్ ముగిసిన అనంతరం నిర్వాహకులు రాజకీయ, స్వచ్ఛంద సంస్థల నాయకుల చేతుల మీదుగా బహుమతులు, నగదు ప్రోత్సాహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా తమ ప్రతిభను కనబరిచే ప్రయత్నం చేశారన్నారు. నేటి ఓటమి రేపటి గెలుపుకు బాట వేస్తుందని, ఓడిన జట్ల క్రీడాకారులు నిరాశ చెందవద్దని.. ఆశావహ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనగంటి జగన్నాథరావు, విన్ రెడ్డి కిషన్ రెడ్డి, గడప కృష్ణమూర్తి, మల్యాల తిరుపతి, ఎంఎ రఫీక్, అంబీరు శ్రీనివాస్, రంగు సత్యనారాయణ గౌడ్, నగునూరి నర్సయ్య గౌడ్, బొజ్జ నరసింహ చారి, బొజ్జ సాగర్, చదువు వెంకట్ రెడ్డి, నల్లవెల్లి శంకర్, మెడగోని విజయ్, జంగపెల్లి సతీష్, జంగవెల్లి శ్రీనివాస్, మేరుగు కుమార్, మెడగోని సాయి, జంగపెల్లి రవిల తో పాటు తదితరులు పల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని 30వ వార్డులో బుధవారం ఐదు లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, 30 వార్డు మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, ఏఈ సాంబరాజు, వర్క్ ఏఈ సుధాకర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్, ఎర్ర కుమార్, కేసరి మధుకర్ రావు, కాంట్రాక్టర్ సంతోష్, 30 వ వార్డు ఆఫీసర్ రమేష్, మాదుగుల విజయ్ కుమార్, అర్జున్, రోహిత్, దామోదర్, శివ, ఏకే పాల్, ఎర్ర చిన్న, రామగిరి ప్లవన్, శివ, రాజు, కదారి విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## గంగాధర ప్రీమియర్ లీగ్ విజేత లకు బహుమతి ప్రధానం

**సూర్య, గంగాధర**



గంగాధర లో నిర్వహించిన గంగాధర ప్రీమియర్ 15 రోజుల పాటు జరిగిన టోర్నమెంట్ లో విజేతలకు బుధవారం నాయకుడు తుడి లచ్చన్న బహుమతి ప్రధానం చేశారు. 10 జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్ లో స్నేగ్దన్ సూపర్ కింగ్స్, ఠాగూర్ కింగ్స్ మధ్య జరిగిన పోటీ హోరా హోరా జరిగింది మొదటి బహుమతి ఠాగూర్ కింగ్స్ 20వేలు, రెండోవ బహుమతి 10వేలు స్నేగాధన్ సూపర్ కింగ్స్ బహుమతులు గెలుపొందారు . ఈకార్యక్ర మంలో ఉపసర్పంచ్ ప్రభాకర్, ఆధిపల్లి అంజయ్య, ఒద్నాల రామ్ రెడ్డి, ఉప్పు ప్రశాంత్ మహేష్, ప్రదీప్, టోర్నమెంట్ ఆర్గనైజన్ మోతె శ్రీహరి రెడ్డి. బాచి, హరీష్, కిరణ్, గంట విజయ్, కట్ల శ్రీనివాస్ గుర్రం మనోజ్, పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ పరిధిలోని భగత్ నగర్ లో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కార్యాలయం హాజరు రిజిస్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాఖ పరిధిలోని వివిధ ప్రభుత్వ పథకాల అమలులో సిబ్బంది తీసుకుంటున్న చర్యలను గురించి ప్రశ్నించారు. జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ పరిధిలోని చైల్డ్ హెల్ప్ లైన్, మిషన్ వాత్సల్య, మహిళా సాధికారత విభాగాలను సందర్శించి పలు రిజిస్టర్లను పరిశీలించారు. సెక్షన్ ఇన్చార్జీలు, విభాగాల బాధ్యులు ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని, పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లా సంక్షేమ అధికారి సబిత, డీసీపీవో పర్వీన్ ఉన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు సరికాదు

**- ఎక్కటి రఘుపాల్ రెడ్డి**

**సూర్య, వీణవంక**

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలపై పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలకు ఆర్థిక నష్టాన్ని భర్తీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుపై పత్రికా సమావేశ నిర్వహించారు. విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి తొమ్మిది సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ రేట్లను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని, ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల పైన ఆర్థిక భారం మోపడం, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమని అన్నారు. దేశంలోని బడా పారిశ్రామికవేత్తలకు బిజెపి ప్రభుత్వం కొమ్ము కాస్తుందని, పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, ఐలయ్య యాదవ్, సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

